కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అనేది అబద్ధం 2లో..



# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

విద్యార్థుల కంటే మూసీ ముఖ్యమా?



మిగతా 2లో..

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శనివారం, 11 జూలై-2026 balagamtv100@gmail.com పేజీలు-8

# కన్నెపల్లి నుంచి కాళేశ్వరం నీళ్లెత్తం..

- మేడిగడ్డను నింపితే భద్రాచలం మునుగుతది
- 44 ఊర్లు కొట్టుకుపోతయ్
- బరాజ్ తెగిపోతదని మేమే నీళ్లివ్వడం లేదు
- చింతకాని రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి



చింతకాని మండలం జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు.

**హైదరాబాద్, జూలై 10:** : కన్నెపల్లి నుంచి కాళేశ్వరం నీటిని ఎత్తిపోసేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా మధిర వేదికగా తేల్చిచెప్పారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే భద్రాచలం మునిగిపోతుందంటూ మరో అడ్డగోలు ప్రచారానికి తెరతీశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులతో కలిసి రైతుభరోసా చివరి విడతగా 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1,009.15 కోట్ల నిధులను ముఖ్యమంత్రి విడుదల చేశారు. రైతులకు ఈ-పట్టాదారు పా సుపుస్తకాలను జారీచేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మరోసారి బీఆర్‌ఎస్‌పై అసత్య ఆరోపణలకు దిగారు. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై నోరుపారేసుకొన్నారు. కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని బీఆర్‌ఎస్ చేస్తున్న డిమాండ్‌పైనా గతంలో మాదిరిగానే అసంబద్ధ వాదనలకు దిగారు.మొన్న కేటీఆర్ కన్నెపల్లి పోయిండు. మేడిగడ్డల నీళ్లు నింపండి.. కన్నెపల్లి పంపులు

# గురుదక్షిణ కోసమే ఏపీకి మన జలాలు ధారాదత్తం!

- నీళ్లు ఎత్తిపోయలేక అబద్ధాలతో కవర్ చేయడం హీనమైన చర్య
- గోదావరిలో వరద లేకుంటే పట్టిసీమ మోటర్లు ఎలా నడుస్తున్నయ్?
- సీఎం రేవంత్ చేతగానితనంతో కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు
- కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేయాలి .. రిజర్వాయర్లు నింపాలి
- బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్



**హైదరాబాద్, జూలై 10:** 'కండ్లముందే 60 టీఎంసీల నీళ్లు తరలిపోతున్నా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు ముడుచుకొని కూర్చున్నారు.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే తెలంగాణ జలాలను ఏపీకి వదిలేస్తున్నారా? గోదావరిలో పుష్కలంగా జలాలు అందుబాటులో ఉన్నా, రాజకీయ కక్షతో మోటర్లు ఆన్ చేయకుండా రైతాంగానికి ద్రోహం చేస్తున్నారు. రేవంత్ వైఖరి తెలంగాణకు శాపంగా, ఆంధ్రాకు వరంగా మారింది' మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గోదావరిలో వరదలు లేవని చెప్తున్న రేవంత్‌రెడ్డి, మరి పట్టిసీమ మోటర్లు నిరంతరాయంగా ఎలా నడుస్తున్నాయో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తమపట్నం, పుషర ఎత్తిపోతల ద్వారా 24 మోటర్లను పూర్తిస్థాయిలో నడుపుతూ ఇప్పటికే 60 టీఎంసీలకుపైగా గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తరలించుకుపోయిందని మండిపడ్డారు. కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయని ముఖ్యమంత్రి తన చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేసుకోవాలని చూడటం హీనమైన చర్య అంటూ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్‌పై పలు ప్రశ్నలు సంధించారు. ఒకవైపు చివరి ఏడాదిలో రాజకీయాలు చేద్దాం.. అంటూనే మరోవైపు ప్రతి మిగతా 3లో..

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాల్సిందే..



- విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం 2లో..

# మంత్రి శ్రీహరికి నిరసన..



- కోహెడ పర్యటనలో చేదు అనుభవం
- సమస్యలపై మత్స్యకారుల ఆందోళన
- సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- చేపపిల్లల కొనుగోలుకు సొసైటీ ఖాతాల్లో నగదు వేయాలని డిమాండ్
- మత్స్యకారుల అరెస్ట్ 2లో..

# ప్రపంచ ఏఐకి గమ్యస్థానం హైదరాబాద్..

- నాటి కేసీఆర్ ప్రభుత్వం దూరదృష్టి విధానాలే ఇందుకు ప్రధాన కారణం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కండూ ఏఐ ఇండియా తొలి చిప్ డిజైన్ హెడ్‌క్వార్టర్స్ ప్రారంభోత్సవం




**హైదరాబాద్, జూలై 10:** ప్రపంచ స్థాయి సెమీకండక్టర్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) రంగాలకు హైదరాబాద్ విశ్వసనీయ గమ్యస్థానంగా మారడం వెనుక గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దూరదృష్టితో అనుసరించిన విధానాలే కారణమని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారక రామారావు చెప్పారు. నగరంలో ఉన్న అపారమైన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాల వల్లే ప్రపంచ దిగ్గజ సంస్థలు తమ విస్తరణకు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయని తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ సెమీకండక్టర్ సంస్థ కండూ ఏఐ భారతదేశంలో తన తొలి చిప్ డిజైన్ హెడ్‌క్వార్టర్స్‌ను హైదరాబాద్ కొండాపూర్‌లోని క్రిషే ఎమరాల్డ్ భవనంలో నెలకొల్పగా, కేటీఆర్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కండూ ఏఐ తన ఇండియా హెడ్‌క్వార్టర్స్‌ను హైదరాబాద్‌లో స్థాపించడం నగర ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ సెంటర్ ద్వారా అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు జరుగడమే కాకుండా, స్థానిక యువతకు ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో సెమీకండక్టర్ పరిశ్రమలో తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యానికి, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

# దద్దరిల్లిన మహాధర్నా

- యాదాద్రి కలెక్టరేట్ వద్ద బీఆర్‌ఎస్ భారీ ఆందోళన
- పెద్ద ఎత్తున తరలొచ్చిన గులాబీ శ్రేణులు
- సీఎంకి వ్యతిరేకంగా నినాదాలు.. ప్లకార్డుల ప్రదర్శన
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ దహనం
- కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేత
- కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోయాలని డిమాండ్
- హాజరైన గొంగిడి సునీత, పైళ్ల, బూడిద, క్యామ, కంచర్ల, చింతల



**యాదాద్రి భువనగిరి, జూలై 10 :** యాదాద్రి కలెక్టరేట్ ఎదుట శుక్రవారం బీఆర్‌ఎస్ చేపట్టిన మహాధర్నా దద్దరిల్లింది. జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, నేతలు భారీగా తరలిరావడంతో కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసింది. కలెక్టరేట్ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీరుపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాట పాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'బస్వాపూర్'లోకి కాళేశ్వరం నీళ్లు తేవాలి: గొంగిడి

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్‌ను కాంగ్రెస్ బద్నాం చేసే కార్యక్రమం పెట్టుకుందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద 93.3 స్కేల్‌లెవల్ ఉన్నా నీళ్లు తోడుకోవచ్చని, అక్కడ 98.5 లెవల్ ఉన్నాయని చెప్పారు. రోజుకు మూడు టీఎంసీల నీళ్లు ఎత్తిపోసుకునే అవకాశమున్నా సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం మిగతా 3లో..

# ఇరాన్‌పై 'రహస్య' దాడులు!



- దక్షిణ ఇరాన్‌లో పలు చోట్ల పేలుళ్లు
- తమ పని కాదన్న యూఎస్, ఇజ్రాయెల్
- ఎవరు దాడి చేశారన్న దానిపై అస్పష్టత

**టెహ్రాన్, జూలై 10:** తన దాడులు పూర్తయ్యాయని అమెరికా ప్రకటించిన తర్వాత ఇరాన్‌పై వరుసగా రహస్య వైమానిక దాడులు జరిగాయి. దీంతో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు ఎవరు జరిపారన్న ప్రశ్నలు తలెత్తాయి. సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో గురువారం ఈ వైమానిక దాడులు జరిగాయి. ఇవి దక్షిణ ఇరాన్‌లోని వివిధ ప్రాంతాలను తాకాయి. ఇరాన్ యుద్ధంలో పాల్గొన్న ఇజ్రాయెల్ తాజా దాడులకు బాధ్యత వహించలేదు. ఈ దాడులకు సంబంధించి ఇరాన్ కూడా ఎవరినీ నిందించలేదు. అయితే ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా సాగిస్తున్న పోరాటంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) మద్దతు ఇస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో ఇరాన్ నాయకుడు ఒకరు ఆ దేశానికి హెచ్చరిక జారీ చేశారు. హెర్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలకు స్వేచ్ఛా మార్గం ఉండాలని గల్ఫ్ అరబ్ దేశాలు, అమెరికా కోరుతున్న తరుణంలోనే ఈ దాడులు జరిగాయి.అయితే ప్రపంచవ్యాప్త చమురు, సహజ వాయువు రవాణాలో 20 శాతానికి పైగా నియంత్రించే ఆ జలసంధి పూర్తిగా తమ అధీనంలోనే మిగతా 3లో..

# 'విత్తనం'పై బోనస్ కత్తి.. ఎగవేతకు సర్కార్ కొత్త ఎత్తులు?

- సీడ్స్ సేల్స్ మేనేజ్‌మెంట్ సిస్టం పేరిట కొత్తగా పోర్టల్
- సీడ్స్ విక్రయాల వివరాలు నమోదు చేయాలని ఒత్తిడి
- ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ అధికారుల చర్యలు
- 90శాతం విక్రయాలు పూర్తయ్యాక వివరాలెలా తెస్తామంటున్న డీలర్లు
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం మిగతా 3లో..
- ముందస్తు ప్రణాళిక లేని ప్రభుత్వం
- సన్నాలకు బోనస్ ఎగవేసేందుకే అంటున్న నిపుణులు

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాల్సిందే..



- విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్, జూలై 10: ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాల్సిందేనని ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ర్యాలీ, రాస్తారోకోలు నిర్వహించాయి. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంత మైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. సర్కారు పాఠశాలలను మూసివేయాలనే కుట్ర ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంట నే భర్తీ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డీఎస్‌పి, టీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ తదితర సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అనేది అబద్ధం

- నీచంగా బదనాం చేస్తే ప్రజలు బండకేసి కొడ్తరు
- ప్రాజెక్టును వాడుకొని రైతాంగాన్ని ఆదుకోవాలె
- కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు
- వందల కిలోమీటర్ల పైప్‌లైన్లు, మోటర్లు
- వానకాలం పంటలకు నీళ్లు లేక రాష్ట్ర రైతాంగం గోస పడుతున్నది
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్, జూలై 10: 'లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం పచ్చి అబద్ధం..నిరాధార ఆరోపణలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి ఉన్నదా?'అంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నిప్పులు చెరిగారు. 'లక్షకోట్లు తిన్నరని మీరంటే నేను అట్లనే మాట్లాడాల్నా? మీకేమైనా జ్ఞానమున్నదా?' అని సూటిగా ప్రశ్నించారు. 'గింత నీచంగా బదనాం చేస్తే ప్రజలు హర్షిస్తరని అనుకుంటే నీ మూర్ఖత్వం.. బండకేసి కొడ్తరు జర జాగ్రత్త' అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బరాజ్ ఒక్కటే కాదని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మిడ్ మానేర్, అనంతసాగర్, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్, బస్వాపూర్ ఇలా వందల టీఎంసీల కెపాసిటీ కలిగిన రిజర్వాయర్లు.. వందల కిలోమీటర్ల కాలువలు.. పదుల సంఖ్యలో పంప్‌హౌస్‌లు, మోటర్లు అని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. 'ముఖ్యమంత్రి బదనాం చేసుడు కాదు.. ఆ ప్రాజెక్టును వాడుకొని రైతాంగాన్ని ఆదుకోవాలె' అని హితవు పలికారు. ఎగువ రాష్ట్రాల్లో విస్తారంగా వానలు కురిసి తెలంగాణ ప్రాజెక్టుల్లోకి నీళ్లు వస్తున్నా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మోటర్లను ఆన్‌చేయకుండా అన్నదాతలను అష్టకష్టాలు పెడుతున్నదని మండిపడ్డారు. భేషజాలు బంద్‌పెట్టి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తమంగా ఆలోచించాలె' అని సూచించారు. వానకాలం పంటలకు నీళ్లలేక రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు, తాజా రాజకీయ పరిస్థితులపై తనదైన పంథాలో నిర్మోహమాటంగా అభిప్రాయాలు వెలిబుచ్చారు. 'తెలంగాణ రాకముందు పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచినవని మా గోరటి వెంకన్న పాటపాడిండు..వానమ్మ వానమ్మా ఒక్కసారి వచ్చిపోవమ్మా అని పాడుకునే దుస్థితి ఉండేది' అని గుర్తుచేశారు. 'రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి కడుపునిండా నీరందించాలని కంకణం కట్టుకున్నది. రాజకీయాలు, సిద్ధాంతాలు ఏవైనా ఉండొచ్చు.. కానీ సిద్ధాంతాలు మరచిపోయిన వ్యక్తి మనిషే కాదు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మంత్రి శ్రీహరికి నిరసన..



- కోహెడ పర్యటనలో చేదు అనుభవం
- సమస్యలపై మత్స్యకారుల ఆందోళన
- సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- చేపపిల్లల కొనుగోలుకు సొసైటీ ఖాతాల్లో నగదు వేయాలని డిమాండ్
- మత్స్యకారుల అరెస్ట్

తుర్కయంజాల్, జూలై 10: రంగారెడ్డి జిల్లా కోహెడ పర్యటనలో పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మ త్స్యకారుల నుంచి నిరసన సెగ తగిలింది. కాంగ్రెస్ సర్కార్ తమకు తీరని ద్రోహం చేస్తున్నదని మత్స్యకారులు మండిపడ్డారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలతో మం త్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధిలోని కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో ఎగుమతి–దిగుమతి ఆధారిత హోల్‌సేల్ చేప ల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చే సేందుకు వచ్చిన మంత్రి శ్రీహరికి ఈ చేదు అనుభవం ఎదురైంది. శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి ప్రసంగం మొదలు పెట్టగానే మత్స్యకారులు ప్లకార్డులు పట్టుకొని నాదాలు చేశారు. సభావేదిక వద్దకు ఆందోళనకారులు వస్తుండగా పోలీసులు వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ, ఇతర మత్స్యకారులు మాట్లాడారు. కేసీఆర్ హయాం లో ఏటా మత్స్యకారులకు రాష్ట్రమంతా 100 శాతం చేపపిల్లల పంపిణీ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేవలం 30 శాతమే చేపపిల్లలను పంపిణీ చేస్తున్నదని ధ్వజమెత్తారు. నిరుడు బడ్జెట్‌లో చేపపిల్లల పంపిణీ కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.123 కోట్ల బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించకపోగా, రాష్ట్రవ్యాప్తంగా కేవలం 30శాతం మాత్రమే చేపపిల్లలను ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. అవికూడా నాణ్యతగా లేకపోవడంతో సరైన బరువు పెరుగలేదని, దీం తో తీవ్రనష్టాలను చవిచూడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుభరోసా పథకం కింద రైతులకు నగదు సాయం అందించినట్టుగానే చేపపిల్లల కొనుగోలు కోసం నేరుగా మత్స్యకారుల సొసైటీ ఖాతాల్లో నగదు జమ చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశా రు. మృతుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల బీమా ప్రీమియాన్ని సర్కార్ చెల్లించకపోవడంతో మరణించిన ఎందరో మత్స్యకారుల కుటుంబాలకు బీమా క్లెయిమ్‌లు రాక ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఆ యా డిమాండ్లను రెండేండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందు, సంబంధిత శాఖ మంత్రికి తెలిపినా ఎలాంటి స్పందన లేకపోవడంతోనే తాము మంత్రి సభలో నిరసన తెలిపినట్టు వారు తెలిపారు. పోలీసులు అరెస్ట చేసిన వారిలో మత్స్యకారుల సంఘం ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కార్యదర్శి ఇస్తారి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

- కేసులు, బెదిరింపులకు శ్రేణులు అధైర్యపడొద్దు
- కష్టకాలంలో తోడుగా ఉన్నవారికి అండగా ఉంటా : ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం
- పార్టీ సభ్యత్వ నమోదు, సర్‌పై ప్రత్యేక కార్యక్రమం



హైదరాబాద్, జూలై 10: మరో రెండున్నరేళ్ల పాటు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల తరపున పోరాడాలని, కేసులు, బెదిరింపులకు ఎవరూ అధైర్య పడవద్దని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాసర్ బీఆర్ఎస్ శ్రేణులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం హనుమకొండ స్నేహనగర్ లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ వరం గల్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో బీఎల్ఏలకు సర్, సభ్యత్వ నమోదు, సోష ల్ మీడియాపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ 30 ఏండ్ల రాజకీయ జీవి తంలో ప్రస్తుతం కొంత కష్ట కాలంలో పార్టీ, తాను ఉన్నానని, ఇప్పుడు తోడుగా ఉన్న వారికి అండగా ఉంటానని అన్నారు. గులాబీ జెండా మోసేవాళ్లని గుండెల్లో పెట్టుకుంటానని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు చురుగ్గా పాల్గొంటున్నా రని, రానున్న కొన్ని రోజులు మరింతగా క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. ఓటర్ ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేయడంలో పార్టీ శ్రేణులు సహకారం అందించాలని వినయ్ భాస్కర్ సూచించారు. పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఓటర్ ఎన్యుమరేషన్ హెల్ప్ డెస్‌ను ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. రెడ్కో మాజీ చైర్మన్, సర్ ఇన్‌చార్జి వై సతీశ్ రెడ్డి మాట్లాడుతూ బీఎల్వో లతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలన్నారు. బీఎల్ఏలు క్షేత్ర స్థాయిలో చివరి 14 రోజులు కష్టపడాలన్నారు. ఎన్యుమరేషన్ ఫామ్‌లు పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్‌లతో పాటు క్షేత్ర స్థా యిలో బీఎల్ఏలు అందుబాటులో ఉండాలన్నారు. సర్ ప్రక్రియపై అనేక మందికి అనుమానాలు, అవగాహన తకువగా ఉందని, అందుకే మన పార్టీ తరపున బీఎల్ఏలు వారికి సహకారం అందించా లన్నారు. సర్‌పై ఎటువంటి అభ్యంతరాలు, నిబం ధనల ఉల్లంఘన జరిగినా, వినయన్నకు, పార్టీకి తెలిపితే ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ ఉద్యమకారులుగా, కేసీఆర్ సైని కులుగా తెలంగాణ కోసం సోషల్ మీడియా వేది కగా గొంతెత్తుదామని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా బలంగా ఉందని ప్రత్యర్థులే అం టున్నా రని, వినయన్న నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని, వాటిని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సోషల్ మీడియా వేదికగా పనిచేసే వారిపై ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కేసుల పాలుచే స్తోందని, పార్టీ కోసం పనిచేసే వారు దాన్ని బలమైన ఆయుధంగా వాడుకోవాలన్నారు. అతిథులను మెమెంటో, శాలువాతో సతరించారు. సర్ ప్రక్రియలో సమర్థవంతంగా పనిచేస్తున్న పలువురిని అభినందించారు. సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కేతిరెడ్డి వా సుదేవ రెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీకన్వీనర్ పులిరజినీ కాంత్, జాన కీరాము లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ల అధ్యక్షులు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పథకాలను కొనసాగిస్తున్నాం



హైదరాబాద్, జూలై 10: బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ప్రజాసంక్షేమ పథకాలు తమ ప్రభుత్వం రద్దు చేయలేదని, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు వంటి పథకాలను కొనసాగిస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. రైతుల కోసం రైతుభరోసా, రుణమాఫీ, బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, నష్టపరిహారం తదితర వాటికింద గడిచిన 30 నెలల్లో 1లక్ష 70 వేల కోట్లు ఖర్చు చేశామని గొప్పలు చెప్పారు. సగటున ప్రతి నెలా రూ.5,500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలన్నీ కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రభుత్వానికి మక్కజొన్నలు విక్రయించిన రైతుల ఖాతాల్లో రూ.3,504 కోట్లు జమ చేస్తున్నట్టు ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు మధిరలో ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు రఘురాంరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్, శంకర్ మనోహర్‌రెడ్డి, రాందాస్ నాయక్, వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టా రాగమయి పాల్గొన్నారు.

# విద్యార్థుల కంటే మూసీ ముఖ్యమా?

## బహుజనుల బిడ్డలు అస్వస్థతకు గురవుతుంటే పట్టించుకోరా : బీఎస్పీ



హైదరాబాద్, జూలై 10: గురుకులాల్లో బహుజన బిడ్డలు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురవుతుంటే పట్టించుకోని ప్రభుత్వం హడావుడిగా మూసీ ప్రాజెక్టు కోసం రూ.7345 కోట్లు కేటాయించడం దారుణమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ నిప్పులు చెరిగారు. బహుజన విద్యార్థుల కంటే మూసీ డెవలప్‌మెంటే అంత ముఖ్యమా? అని నిలదీశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూసీ ప్రక్షాళన కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# 'విత్తనం'పై బోనస్ కత్తి.. ఎగవేతకు సర్కార్ కొత్త ఎత్తులు?

- సీడ్స్ సేల్స్ మేనేజ్‌మెంట్ సిస్టం పేరిట కొత్తగా పోర్టల్ ప్రారంభం
- 7 రకాల సన్నాల సీడ్స్ విక్రయాల వివరాలు నమోదు చేయాలని ఒత్తిడి
- ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ అధికారుల చర్యలు
- 90శాతం విక్రయాలు పూర్తయ్యాక వివరాలెలా తెస్తామంటున్న డీలర్లు
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం
- ముందస్తు ప్రణాళిక లేని ప్రభుత్వం
- సన్నాలకు బోనస్ ఎగవేసేందుకే అంటున్న నిపుణులు



కరీంనగర్,జమ్మికుంట (జూలై 10): ఏడు రకాల సన్న వడ్లకే బోనస్ ఇస్తామని ఇటీవల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వాటికి కూడా కోత పెట్టేందుకు ప్రయతిస్తున్నదా? జరుగుతున్న పరిమాణాలు చూస్తుంటే ఇలాంటి అనుమానమే కలుగుతున్నది. విక్రయించిన వడ్ల విత్తనాల వివరాలను రైతుల వారీగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా డీలర్లను ఆదేశించింది. ఇప్పటికే దాదాపు 90% విత్తనాల అమ్మకాలు పూర్తయిన నేపథ్యంలో వివరాల నమోదు సాధ్యంకాదని డీలర్లు చెప్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు డీలర్లు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తరువాత, అన్ని రకాల వడ్లకు కాకుండా, కేవలం 37 రకాల సన్నవడ్లకు ఇస్తామని ప్రకటించి, ఆ తరువాత ఆ సంఖ్యను 33కు తగ్గించింది. ఈ సీజన్‌లో తాజాగా ఏడు రకాలు అంటే తెలంగాణ సోనా, సాంబమ సూరి, కూనారం సన్నాలు, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరాం, సిద్ధి, కేఎన్ఎం రకాలకు మాత్రమే బోనస్ వర్తిస్తుందని ప్రకటించింది. దీనికి కూడా సర్కార్ కట్టుబడి ఉండటం లేదని తాజా ఆదేశాలను బట్టి స్పష్టమవుతున్నది. వానకాలం సాగు చేసే వరి విత్తనాలను సీడ్స్ డీలర్ల నుంచి మే 15 నుంచి జూ న్ మొదటి వారంలో మెజారిటీ రైతులు కొనుగోలు చేస్తారు. ఇప్పుడు సర్కార్ కొత్త నిబంధనలు అమ ల్లోకి తెచ్చింది. ఈ సీజన్‌లో ప్రభు త్వం చెప్తున్న ఏడు రకాల సన్నాల సీడ్స్‌ను ఏయే రైతులు.. ఎన్ని బస్తాలు కొనుగోలు చేసి తీసుకెళ్లారో వివరాలు సీడ్స్ డీలర్లే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీచేసింది. అందుకోసం 'సీడ్ సేల్స్ మేనేజ్‌మెంట్ సిస్ట మ్' పేరిట ఒక పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. అందులో రైతు పేరు, ఆధార్ సంఖ్య లేదా గుర్తింపు వివరాలు, మొబైల్ నంబర్, గ్రామం, మండలం, సర్వే నంబర్/పట్టాదారు వివరాలు, వరి విత్తనం రకం,లాట్ నంబర్ అమ్మిన పరిమాణం (కేజీలు), అమ్మినతేదీ, బిల్/ఇన్‌వాయిస్ నంబర్, డీలర్ తదితర వివరాలు, స్టాక్ వివరాలను నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మండల వ్యవసాయ విస్తరణాధికారులు.. రైతు వేదికల్లో సమావేశాలు పెట్టి, పై వివరాలను అప్‌లోడ్ చేయాలని డీలర్లకు హుకుం జారీ చేస్తున్నారు. ఒకవేళ నిర్ణీత సమయంలో ఈ వివరాలు నమోదు చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ దాడి

- తెగబడిన 20 మంది అధికార పార్టీ కార్యకర్తలు
- తీవ్రంగా గాయపడ్డ బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త భద్రప్ప
- ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయని మక్తల్ పోలీసులు
- మక్తల్ పోలీస్ స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే చిట్టెం నిరసన



మక్తల్, జూలై 10 : బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకున్నది. బాధితుడి కథనం ప్రకారం.. మక్తల్ మండలం ఉప్పర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భద్రప్ప గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మక్తల్ పట్టణం నుంచి సొంతూరుకు బైక్‌పై బయలుదేరాడు. దాదా పు 20 మంది అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దారికాచి మారణాయుధాయులతో అటకాయించి భద్రప్పపై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికు లు గుర్తించి దవాఖానకు తరలించారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులకు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని పలువురు ఆరోపించారు. మహబూబ్‌నగర్ దవాఖానలో భద్రప్పను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గూండాల దాడులతో పేట్రేగిపోతున్నారని మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రప్పపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మక్తల్ పోలీస్‌స్టేషన్ ఎదుట పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ వచ్చా క దాడులు పెరిగాయని ఆరోపించారు. రెండు నెలల కిందటే గ్రామంలో జరిగిన చిన్న గొడవకు కారణమైన వ్యక్తులను అరెస్టు చేయకుండా మక్తల్ పోలీసులు..మంత్రి చెప్పుడు మాటలు వింటూ వారికి కొమ్ముకాయడం వల్లే ఈ ఘటన జరిగిందని మండిపడ్డారు.

# ప్రతి కులానికీ యూనిక్ కోడ్ కేటాయించాలి

### అందరినీ సంప్రదించాకే మార్పులు చేయాలి

### బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు

హైదరాబాద్, జూలై 10: దేశవ్యాప్తం గా ప్రతి కులానికీ ప్రత్యేక యూనిక్ ఐడెంటిఫికేషన్ కోడ్‌ను కేటాయించి, తదనుగుణంగా జనగణన నిర్వహించాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కులగణన కూడా 2011 తరహాలో ప్రయోజనం లేకుండా పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లో ని దేశోద్ధారక భవన్‌లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు ఏ పేరుతో తమ కులాన్ని చెబితే అదే నమోదు చేయడం వల్ల ఒకే కులం వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో నమోదై డూప్లికేషన్, మల్టిప్లికేషన్ ఏర్పడి కులగణన విశ్వసనీయత దెబ్బతింటుందని పేర్కొన్నారు. యూనిక్ కోడ్‌లు లేక 2011లో నిర్వహించిన సామాజిక ఆర్థిక కులగణన వల్ల దేశవ్యాప్తంగా 42 లక్షల కులాల పేర్లు నమోదయ్యాయని గుర్తుచేశారు.

## (మొదటిపేజీ తరువాయి)

# గురుదక్షిణ కోసమే ఏపీకి మన జలాలు ధారాదత్తం!

బహిరంగ సభలో ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నావు? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. రిటైర్డ్ ఇంజినీర్ల సుదీర్ఘ అనుభవాన్ని, ఎల్ నినో కరువు హెచ్చరికలను పకనబెట్టి నీటిని ఒడిసిపట్టకపోవడం, ఏపీకి ఉదారంగా విడిచిపెట్టడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి మోటర్లు ఆన్ చేసి.. రిజర్వాయర్లన్నీ నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తాగునీటి ముప్పుఎల్లంపల్లి ప్రాజెక్టులో 20.18 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 5.48 టీఎంసీలే ఉన్నదని, ఇది డెడ్ స్టోరేజీ(3.32 టీఎంసీలు)కి చేరువలో ఉన్నదని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ తాగునీటి సరఫరాకు 10 టీఎంసీలు, మిషన్ భగీరథకు 6.57 టీఎంసీలు, ఎన్‌టీపీసీ, పరిశ్రమలు, సాగునీటి అవసరాలకు పెద్ద ఎత్తున కేటాయింపులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరితే హైదరాబాద్‌కు రాబోయే తాగునీటి సమస్యకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రమాద ఘంటికలు మోగుతున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు ఏం చేస్తున్నారని నిలదీశారు.

### కన్నెపల్లి నుంచి కాళేశ్వరం నీళ్లెత్తం..

ఎత్తండి అని అన్నడు. ఒకవేళ మేడిగడ్డల గేట్లు దించి నీళ్లు నిలిచేట్టు చేస్తే ఇప్పటికే కుంగిపోయింది. రేపు తెగిపోతే భద్రాచలం రాముడే ఉండడు. ఖమ్మం జిల్లాల 44 ఊర్లు కొట్టుకుపోతయ్. మీ రాజకీయాల కోసం మేడిగడ్డను నింపాలి. భద్రాచలాన్ని కొట్టుకుపోయేలా చె య్యాల్నా. అందుకే తాము ఆ ప్రయత్నం చేయలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అంతేకాదు కేటీఆర్, హరీశ్‌రావుపై వ్యక్తిగత దూషణలకు దిగుతూ రెచ్చిపోయి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనంతో ఏర్పాటుచేసిన ఈ సభను కూడా ఎప్పటిలాగేనే ముఖ్యమంత్రి రాజకీయ ప్రగల్భాలకు వేదికగా మలుచుకున్నారు. తెలంగాణలో అందరూ భావిస్తున్నట్టుగా శాసనసభ ఎన్నికలు 2028లో జరుగవని, 2029 మే నెలలో జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26కు పెరుగుతుందని, 119 శాసనసభ స్థానాలు 182కు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. ఆయా స్థానాల్లో 20 లోక్‌సభ స్థానాలు, 117 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని జోస్యం చెప్పారు. భద్రాచలం రాముడి సాక్షిగా చెప్తున్నానని, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీయే గెలుస్తుందని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీతో జరిగే కురుక్షేత్ర యుద్ధంలో తాము విజయం సాధిస్తామని జోస్యంచెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో అనే విషయాన్ని 36 నెలల ముందే చెప్పడం తనకు మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.

# దద్దరిల్లిన మహాధర్నా

లేదన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదని, కొండపోచమ్మ, బస్వాపూర్ వరకు కాళేశ్వరం ఉందని గుర్తు చేశారు. ఎంత చెప్పినా రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తలకెక్కదన్నారు. మేడిగడ్డ వద్ద ఒక్క పిల్లర్ కుంగిపోతే బాగు చేయడానికి రెండున్నరేండ్లు సరిపోలేదా? అని ప్రశ్నించారు. 31 నెలల నుంచి గాడిద పండ్లు తోముతున్నారా అని ఎద్దేవా చేశారు. బస్వాపూర్ రిజర్వాయర్‌లోకి కాళేశ్వరం నీటిని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి: పైళ్ల

కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విమర్శించారు. ఫలితంగా లక్ష క్యూసెక్కుల నీ రు కిందకు వెళ్లిపోతోందని మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి జిల్లాలోని ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు సాగునీటి విషయంపై తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి బీడు భూములకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోయాయనే సాకుతో గోదావరి జలాలను ఎత్తిపోయకుండా రైతుల గోస పుచ్చుకుంటున్నారని మండిపడ్డారు.

# ఇరాన్‌పై 'రహస్య' దాడులు!

ఉండాలని ఇరాన్ పట్టుబడుతున్నది. అనేక సంవత్సరాలుగా ఆ జలసంధిని అంతర్జాతీయ జలమార్గంగా పరిగణిస్తుండగా దాని గుండా వెళ్లే నౌకలు తమకు రుసుము చెల్లించాలని కూడా ఇరాన్ డిమాండు చేస్తోంది. కాగా గురువారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.30 గంటలకు ఇరాన్‌లోని 90 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడుల పరంపరను పూర్తి చేసినట్లు అమెరికా సైనిక దళాల సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అయితే బుషెహర్, సిస్టాన్, బలూచిస్థాన్ ప్రావిన్సులలో గురువారం వరుసగా వైమానిక దాడులు, పేలుళ్లు జరిగినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. యుద్ధం ఉధృతంగా సాగుతున్న కాలంలో తమ ఇంధన స్థావరాలపై ఇరాన్ దాడులు జరిపిన తర్వాత ఆ దేశంపై సౌదీ అరేబియా, యూఏఈ వైమానిక దాడులు జరిపినట్లు వార్తలు వెలువడ్డాయి. తాజా దాడుల నేపథ్యంలో అమెరికాతో సహకరించినందుకు భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరిస్తూ యూఏఈని ఇరాన్ హెచ్చరించింది. కాగా చర్చలు కొనసాగించాలని అమెరికాను ఇరాన్ కోరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం తెలిపారు. అయితే రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ముగిసిపోయిందని ఆయన స్పష్టం చేశారు.

# సిద్ధాపూర్‌ను కాపాడుకుందాం



### డంపింగ్‌యార్డు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ

### వైఎంతండా, పులిచర్లకుంట తండాల్లో ఆందోళన

**నందిగామ, జూలై 10 :** సిద్ధాపూర్ గ్రామాన్ని మనమే రక్షించుకుందామని సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఇటీవల భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేయడంతో సిద్ధాపూర్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆందోళనలు చేస్తు న్నారు. అందులో భాగంగానే శుక్రవారం వైఎంతండా, పుల్లిచర్లకుంటతండాల్లో డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళలు, యువ కులు గ్రామాల్లో భారీగా ర్యాలీ తీసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ..సిద్ధాపూర్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటైతే మన భవిష్యత్ అంధకారంగా మారుతుందని.. ప్రతిరోజూ దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడడంతోపాటు విపరీతమైన కాలుష్యంతో మనుషులతో పాటు జీవాలూ రోగాలబారిన పడే దయనీయమైన దుస్థితి నెలకొంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్ధాపూర్‌లో డంపింగ్‌యార్డు వద్దే..వద్దని.. అందుకోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దా మన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్‌యార్డు రాదని ప్రజలను రాదని మభ్యపెట్టొద్దని సూచించారు. ఎవరూ ఎన్ని కుట్రలు చేసినా డంపింగ్‌యార్డు రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. నిరసనలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాలయ్య, వైఎంతండా మాజీ సర్పంచ్ అరుణారమేశ్‌నాయక్, ఉప సర్పంచ్ గణేశ్, నాయకులు నరేందర్‌రెడ్డి, బాబురాజ్, శంకర్, రామ్‌దాస్, గోపాల్, బిచ్చానాయక్, సంతోష్, భాస్కర్, జ్యోతి, పాండు, మల్లేశ్, మహేశ్, లక్ష్మయ్య, కృష్ణయ్య, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో నలుగురు పిల్లలకు జన్మనిచ్చిన మహిళ



**హైదరాబాద్, జూలై 10:** రాజస్థాన్లో ని ఝులావర్ లో ఒక అరుదైన ఘటన చోటుచేసుకుంది. 25 ఏళ్ల ఓ మహిళ ఒకే ప్రసవంలో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. వారికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. శిశువులు నెలలు నిండకుండానే జన్మించడం, బరువు కూడా తక్కువగా ఉండటంతో వారిని ప్రస్తుతం నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచి వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు.ఝులావర్ నగరంలోని భోయ్ మొహల్లా నివాసితులైన జ్యోతి కశ్యప్ (25), అరుణ్ కశ్యప్ దంపతులకు ఇప్పటికే ఒక సంతానం ఉంది. రెండో ప్రసవం కోసం ఆమె స్థానిక ప్రభుత్వ హీరా కున్వర్ బా మహిళా ఆసుపత్రిలో చేరారు. బుధవారం ఉదయం వైద్యులు ఆమెకు సిజేరియన్ నిర్వహించగా నలుగురు శిశువులు జన్మించారు. సుమారు 29 వారాలకే ప్రసవం జరగడంతో శిశువులు కేవలం 1.1 కిలోల నుంచి 1.2 కిలోల బరువు మాత్రమే ఉన్నారు.సాధారణంగా పూర్తి నెలలు నిండిన శిశువులు 2.5 కిలోల బరువు ఉంటారని, అయితే ఈ శిశువుల ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో వారికి శ్వాస అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు వెల్లడించారు. తన వృత్తి జీవితంలో ఒకే ప్రసవంలో నలుగురు శిశువులు జన్మించడం చూడటం ఇదే మొదటిసారని డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి 24,000 ప్రసవాల్లో ఒకరికి మాత్రమే ఇలా జరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం తల్లి జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమెను గైనకాలజీ వార్డుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. శిశువుల్లో ఒకరి ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడగా మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిణామంపై తండ్రి అరుణ్ కశ్యప్ హర్షం వ్యక్తంచేశారు. తాను ఒక కుమార్తె పుడుతుందని ఆశించాను. కానీ దేవుడు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడిని ప్రసాదించాడు. దైవ నిర్ణయం ఏదైనా తమకు సంతోషమేనని ఆయన పేర్కొన్నారు.

# కన్నెపల్లి నుంచి కాళేశ్వరం నీళ్లివ్వండి

- కేసీఆర్‌పై కక్షతోనే మేడిగడ్డపై నిర్లక్ష్యం
- రైతాంగానికి కాంగ్రెస్ తీరని అన్యాయం
- కాంగ్రెస్‌తో కవితకు లోపాయికారి ఒప్పందం
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర



**హైదరాబాద్, జూలై 10:** కాంగ్రెస్ సర్కార్ కుంటిసాకులు మాని కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్ల ద్వారా కాళేశ్వరం నీటిని విడుదల చేయాలని, లేదంటే తెలంగాణ రైతాంగం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. కేసీఆర్‌పై కక్షతోనే మేడిగడ్డ పిల్లర్ల మరమ్మతులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు. మరమ్మతులకు ఎల్‌అండ్‌టీ ముందుకొచ్చినా రెండున్నరేండ్లుగా అడ్డుకొంటున్నదని ఆరోపించారు. ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా కరువు ఛాయలు కనిపిస్తున్న తరుణంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన ప్రభుత్వం.. నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వాన లేక రైతాంగం అల్లాడుతుంటే చేతగాని సీఎం రేవంత్‌రెడ్డి కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లను ఆన్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రిటైర్డ్ ఇంజినీర్లు, నీటి పారుదల రంగం నిపుణుల సూచనలను పెడచెవిన పెట్టడం దుర్మార్గమని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అన్నదా తల గోసపట్టడమే లేదని విమర్శించారు. తెలంగాణ కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

# సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

- నియోజకవర్గంలో ఓటరు పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలి
- గ్రామ స్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి
- హుస్నాబాద్‌లో గులాబీజెండా ఎగరాలి
- బీఆర్‌ఎస్ బీఎల్‌ఏల సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ పిలుపు



**హైదరాబాద్, జూలై 10:** బీఆర్‌ఎస్ కార్యకర్తలు, బీఎల్‌ఏలు సర్‌పై అప్రమత్తంగా ఉండాలని, అలాగే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు బీఆర్‌ఎస్ బీఎల్‌ఏలు, కార్యకర్తలు నాయకులు ముందుండి పనిచేయాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ పిలుపునిచ్చారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఓటరు పరిశీలన కార్యక్రమంపై జరిగిన అవగాహన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలన్నారు. 'సర్' ప్రక్రియలో ఓట్లు పోకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఓటర్లకు సహకరిస్తూ ఓటరు నమోదుపై గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హుల ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.బీఎల్‌ఏలు చురుగ్గా పాల్గొనాలని, ఇంటింటికీ వెళ్లినప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన పనులు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరించాలని పిలుపునిచ్చారు. సర్‌కు సంబంధించి ఏ సమస్య ఉన్నా బీఎల్‌వో, ఏఆర్‌వో, ఆర్‌వోలకు ఫిర్యాదు చేయాలన్నారు. రెండుచోట్ల ఓట్లు ఉండటం సరికాదన్నారు. ఎన్యుమరేషన్ ఫామ్ ఇచ్చినప్పుడు విధిగా రసీదు తీసుకోవాలని, ఆన్‌లైన్ పూర్తయ్యాక వచ్చే మెసేజ్‌ను సేవ్ చేసి పెట్టుకోవాలని సూచించారు. దేశ పౌరులుగా ఓటు కలిగి ఉండటం హక్కు అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ టెండర్లు నిలిపివేయండి

### కేటీపీఎస్, బీటీపీఎస్‌లో 16వ రోజుకు చేరిన ఉద్యోగుల నిరసన



**మణుగూరు టౌన్, జూలై 10:** వైటీపీఎస్‌లోని యాష్, కోల్ ప్లాంట్ల ప్రైవేటీకరణ టెండర్లు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు పాల్వంచ కేటీపీఎస్, మణుగూరు బీటీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 16వ రోజుకు చేరాయి. పాల్వంచలోని కేటీపీఎస్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మణుగూరు బీటీపీఎస్ ప్రధాన గేటు ఎదుట ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విద్యుత్ యాజమాన్యాల మొండి వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జాక్ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు నిరంతరాయ సేవలు అందించాలంటే ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, కానీ, అలాంటి సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూడడం సరికాదన్నారు. ప్లాంట్ల ప్రైవేటీకరణ టెండర్లను వెంటనే రద్దు చేయాలని, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాల్వంచలో నిరసనలకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు జలీల్, పాల్వంచ 33వ డివిజన్ కార్పొరేటర్ బాలునాయక్‌కు సంఘీభావం తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో రాజేందర్, యాస్మిన్, ఉమామహేశ్వరరావు, బ్రహ్మాజీ, మహేశ్, రఘువీర్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, తిరుపతి, సయ్యద్, సీతారామిరెడ్డి, కళాధర్, సంపత్, పావని, లక్ష్మి, రజిత, లావణ్య, శ్రీనివాసరెడ్డి, రవిప్రసాద్, నరేశ్, మహేశ్, ప్రసాద్, వెంకట్రాం, కృష్ణ, శోభన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ టీచర్‌ది ముమ్మాటికీ సర్కార్ హత్యే..



- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్
- మల్లయ్య కుటుంబానికి పరామర్శ

**జనగామ, జూలై 10 :** ప్రభుత్వం నుంచి బకాయిలు అందక ఆర్థిక, మానసిక వేదనతో రిటైర్డ్ ఉద్యోగి మల్లయ్య ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని.. విశ్రాంత ఉపాధ్యాయుడి మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లా కేంద్రంలో ఇటీవల ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పగిడిపల్లి మల్లయ్య కుటుంబాన్ని శుక్రవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు.ఉపాధ్యాయుడిగా దాదాపు 35 ఏండ్లు సేవలందించిన మల్లయ్యకు ఉద్యోగ విరమణ అనంతరం పీఎఫ్, జీపీఎఫ్, గ్రాట్యుటీతోపాటు ఇతర రిటైర్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించక పోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని అన్నారు. బకాయిల కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా, కోర్టును ఆశ్రయించినా న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అప్పుల గురించి మాట్లాడటం మానేసి, కాంట్రాక్టర్లకు చెల్లించే నిధులను ఒకరోజు నిలిపివేసినా విశ్రాంత ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ చెల్లించవచ్చని సూచించారు.

# గోల్కొండ బోనాలను బాధ్యతతో నిర్వహించాలి



### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూలై 10:** చారిత్రాత్మక గోల్కొండ కోటలో జగదాంబిక ఎల్లమ్మ మహంకాళి ఆలయంలో జరిగే ఆషాఢ మాసం బోనాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ,బాధ్యతతో పనిచేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలో ప్రభుత్వ శాఖల అధికారులతో గోల్కొండ బోనాల ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ గోల్కొండ బోనాలకు ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందని,ఈ బోనా లను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, జీహెచ్‌ఎంసీ,అగ్నిమాపక.జలమండలి,వైద్య,పురావస్తు, ఆర్‌అండ్‌బి, ఆర్టీసి,సాంస్కృతిక ,పారిశుద్ధ్య విభాగాల అధికారులు బోనాలకు కావాల్సిన అన్నీ ఏర్పాట్లు,లోటు పాట్లు లేకుండా చేపట్టాలని ఆదేశించారు.

# అభివృద్ధికి కలిసి రావాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జూలై 10:** పార్టీలకతీతంగా నర్సాపూర్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని 10 వార్డులో రూ.30 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడే మాత్రమే రాజకీయాలు చేయాలన్నారు. సర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. పట్టణంలో సర్ ప్రక్రియను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఆ తర్వాత సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ చైర్మన్ బుచ్చేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ సత్యంగౌడ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, కౌన్సిలర్లు కందుల రాజు, మోహిజొద్దీన్, నాయకులు బాల్‌రెడ్డి, నాగరాజుగౌడ్, హుస్సేన్, మహ్మద్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ సంచలన ప్రకటన!



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద గత 20 రోజులుగా నిరసన తెలుపుతున్న కాక్రోచ్ జనతా పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. జులై 20న పార్లమెంట్ వరకు శాంతియుత పార్లమెంట్ మార్చ్ కు పిలుపునిచ్చింది. పార్లమెట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ఈ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలపగా.. ఇప్పటికే పార్లమెంట్ మార్చ్‌కు సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి సోనమ్ వాంగ్‌చుక్, అభిజిత్ దీప్కే నాయకత్వం వహించనున్నారు. ఆ పాదయాత్రలో పాల్గొనాలని అభిజిత్ దీప్కే ప్రజలకు పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లు, ఇతర విద్యా సంబంధిత సమస్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. అదే డిమాండ్ తో పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా జూన్ 28 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. నేటికీ ఆయన నిరాహార దీక్ష 12వ రోజుకు చేరుకోగా.. ఆయన బరువు 7 కిలోలు తగ్గింది. ఇదిలా ఉండగా.. గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా జంతర్ మంతర్ వద్ద నీరు నిలిచిపోయింది. నిరసనకారుల పరుపులు, వేదిక తడిసిపోయాయి. వర్షాల వల్ల అనేక ప్రాంతాలు జలమయం కాగా.. వర్షం నుంచి రక్షణ కోసం వాటర్ ప్రూఫ్ టార్పాలిన్లను లోపలికి అనుమతించడం లేదన కాక్రోచ్ జనతా పార్టీ అధినేత అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు లేఖ సమర్పించినా.. గత మూడు రోజులుగా అనుమతి లభించలేదని ఆయన వెల్లడించారు. ఢిల్లీ పోలీసు లు తమ కోసం టెంట్లు ఏర్పాట్లు చేసుకోగా.. నిరసనకారు లను టార్పాలిన్లను కూడా లోపలికి తీసుకెళ్లనివ్వడం లేదు. ఆ సమ యంలో పోలీసులకు, నిరసనకా రులకు మధ్య వాగ్వాదం జరిగింది. అభిజిత్ దీప్కే పోలీసు అధికారుల ముందు మోకరిల్లి.. టార్పాలిన్లను లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి కోరుతూ కనిపించాడు. ఆ తర్వాత ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగిందియ ఈ క్రమంలో ఘటనా స్థలానికి భారీ సంఖ్యలో ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు.

# ఇథనాల్ పెట్రోల్ వినియోగదారులకు బిగ్ షాక్-

**న్యూఢిల్లీ, జూలై 10 :** ఇథనాల్ కలిపిన పెట్రోల్ (E20) వాడకం వల్ల వాహనాలు పాడైపోతున్నాయన్న ఆందోళనలు ఓవైపు చెలరేగుతుండగా.. కేంద్రం మాత్రం దాన్ని సమర్ధించుకుంటూ రోజూ ప్రకటనలు విడుదల చేస్తోంది. అయితే ఇవాళ మాత్రం వాహనాల్లో ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై ఓ విషయాన్ని మాత్రం అంగీకరించింది. దీంతో ఇథనాల్ వాడకం విషయంలో వినియోగదారులకు కూడా ఓ క్లారిటీ వచ్చినట్లయింది. 20 శాతం ఇథనాల్ (జు20) కలిపిన పెట్రోల్ కొన్ని వాహనాల్లో ఇంధన సామర్థ్యాన్ని 3-5 శాతం వరకు తగ్గించగలదని చమురు మంత్రిత్వ శాఖ ఇవాళ స్పష్టత ఇచ్చింది. అయితే, ఈ ప్రభావం కంటే అధిక ఆక్టేన్ రేటింగ్, మెరుగైన యాంటీ-నాక్ లక్షణాలు, వేగవంతమైన దహనం, మెరుగైన పికప్, సున్నితమైన త్వరణం, శుభ్రమైన ఇంజిన్ పనితీరు ,తక్కువ జీవితకాల కార్బన్ ఉద్గారాలు వంటి ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయని కేంద్ర వాదిస్తోంది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ కార్యక్రమంపై వస్తున్న విమర్శలను ఎదుర్కోవడానికి జారీ చేసిన




ఒక వివరణాత్మక పత్రంలో పెట్రోలియం ,సహజ వాయువుల మంత్రిత్వ శాఖ, జు10 లేదా స్వచ్ఛమైన పెట్రోల్ కంటే జు20 ఒక "శుభ్రమైన, అధిక-నాణ్యత గల, మరింత సమర్థవంతమైన ఇంధనమని పేర్కొంది. అలాగే సంవత్సరాల తరబడి శాస్త్రీయ పరీక్షలు, ఆటోమొబైల్ తయారీదారులతో సంప్రదింపులు ,దేశీయ ఇథనాల్ ఉత్పత్తి విస్తరణ తర్వాత మాత్రమే దీనిని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమాన్ని చాలా తొందరగా అమలు చేశారన్న ఆందోళనలను మాత్రం చమురు శాఖ తోసిపుచ్చింది. భారతదేశపు ఇథనాల్ మిశ్రమం కార్యక్రమం 2001లో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టుల నుండి మొదలైందని, 2006 నాటికి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో 5 శాతం మిశ్రమాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేసింది.

# బీజేపీ లోకి వచ్చేందుకు వారు సిద్ధం




తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. 2034 వరకు తానే సీఎంగా ఉంటానని రేవంత్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాము తిరిగి అధికారంలోకి రావటం ఖాయమని బీఆర్ఎస్ నేతలు పదే పదే చెబుతున్నారు. ఇదే సమయంలో బీజేపీ నాయకత్వం తెలంగాణ పైన స్పెషల్ ఫోకస్ చేసింది. కేంద్ర మంత్రులు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. పార్టీలో చేరికల పైనా కార్యాచరణ ఖరారు చేసారు. ఇదే సమయంలో అసలైన ట్విస్ట్ లు తెర మీదకు వస్తున్నాయి. తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం ప్రత్యేకంగా గురి పెట్టింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలం పెంపు పైన కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ను ఢీకొట్టేందుకు వ్యూహ రచన చేస్తోంది. రాష్ట్ర పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసేందుకు కేంద్ర మంత్రులు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. పార్టీ నేతలతో పాటుగా మేధావులు.. తటస్థులు.. ప్రధాన వర్గాలతో భేటీ అవుతున్నారు. వారితో మమేకం అవుతూ పార్టీ వైపు తిప్పుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీలో చేరికల పైనా కీలక చర్చలు జరుగుతున్నాయి. ఇదే అంశం పైన బీజేపీ ముఖ్య నేత జేపీ పడ్డా పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. బీజేపీ డోర్స్ ఓపెన్ చేయండి..చాలా మంది బయట వెయింటింగ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తి కరంగా మారాయి. ఇతర పార్టీల నేతలు అంతా ఇపుడు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు అని జేపీ నడ్డా చెప్పడం వెనుక కొత్త వ్యూహం తెర మీదకు వస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో జనం విసిగి పోయారని.. బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. వచ్చిన వారిని వెంటనే చేర్చుకోవాలని కూడా ఆయన దిశా నిర్దేశం చేసారు. కాగా.. రాష్ట్ర పార్టీలో నెలకున్న వర్గపోరు పైనా ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఎవరికి వారుగా యమునా తీరుగా పార్టీ ఉందని సీరియస్‌అయ్యారు. విభేదాలను పక్కన పెట్టేసి పార్టీ కోసం జట్టుగా కలసి కట్టుగా పనిచేయాలని కోరారు.

అయితే, బీజేపీలో ఆ పరిస్థితి లేకపోవటమే కాంగ్రెస్.. బీఆర్ఎస్ కు అవకాశంగా మారుతోంది. దీంతో.. బీజేపీ నాయకత్వం నేరుగా తెలంగాణ ఆపరేషన్ పర్యవేక్షిస్తోంది. రానున్న రోజుల్లో బీజేపీ తెలంగాణ కేంద్రంగా కీలక నిర్ణయాలు తీసుకోవటం ఖాయంగా కనిపిస్తోంది.

# అర్హులందరికీ ఓటు హక్కు

## ప్రతి ఓటరు వివరాలు 'సర్'లో నివేదిస్తాం

## గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు

## పారదర్శకమైన ఓటరు జాబితాయే లక్ష్యం

## 'నమస్తే'తో పాలమూరు కలెక్టర్ కుష్బూగుప్తా

**మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూలై 10 :** దేశ భవిష్యత్‌ను మార్చే వజ్రాయుధం ఓటుహక్కు.. ఇంతటి ప్రాధాన్యమున్న ఓట రు



జాబితాలో ఉన్న నకిలీ ఓటర్లను తొలగించి అర్హులైన కొత్త ఓటర్లను చేర్చాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)చేపట్టింది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వందశాతం పూర్తి కాగా డిజిటైజేడ్ ప్రక్రియ 25 శాతం పూర్తయ్యింది. నిర్దేశిత గడువులోపు విజయవంతంగా సర్ పూర్తి చేస్తామని కలెక్టర్ కుష్బూగుప్తా తెలిపారు.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి



## -ఆర్టీసీ, రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

**హైదరాబాద్, జూలై 10:** జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ, రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికా రులకు, డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్య దర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు వినతిపత్రా లు సమర్పించారు. అనంతరం వారు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వా నికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తు న్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుం దని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామారావు, పద్మనాభరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్, నాయకులు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బోనాల సందడి



భాగ్యనగరంలో బోనాల ఉత్సవాల సందడి మొదలు కానుంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదా యాలకు నిలువెత్తు రూపంగా నిలిచే హైదరాబాద్ ఆషాఢ బోనాల ఉత్సవాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది బోనాల జాతర జులై 16వ తేదీ నుండి ప్రారంభమై, ఆగస్టు 13వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనుంది. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ చారిత్రాత్మక ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ ఏర్పా ట్లు చేస్తోంది. ఆషాఢ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్‌ను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. బోనాలు తెలంగాణ గంగా-జమున తెహజీబ్‌కు ప్రతీకగా పేర్కొన్నారు. హిందూ - ముస్లిం ఐక్యత దేశానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. జులై 16 నుంచి ఆగస్టు 13 వరకు బోనాల ఉత్సవాలు జరగనున్నాయని వెల్లడించారు. భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. బోనాల షెడ్యూల్ ను ఖరారు చేసారు. అందులో భాగంగా జులై 16 (తొలి బోనం): జగదాంబిక అమ్మవారికి సమర్పించే తొలి బోనంతో గోల్కొండ కోటలో అధికారికంగా వేడుకలు ప్రారంభమవుతాయి. అదే విధంగా జులై 19న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవానికి అంకురార్పణ జరుగుతుంది. జులై 26న నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 2న (లష్కర్ బోనాలు) సికింద్ రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఆగస్టు 9న (పాతబస్తీ బోనాలు)గా చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారితో పాటు పాతబస్తీలోని అన్ని ప్రధాన ముత్యాలమ్మ, మహంకాళి ఆలయాల్లో బోనాల జాతర జరుగుతుంది. ఇక, ఆగస్టు 10 నసికింద్రాబాద్ మరియు పాతబస్తీ ఆలయాల్లో అమ్మవారి భవిష్యవాణి (రంగం) వినడం, ఆ తర్వాత ఘటాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# ఇవాళ తుది విడత రైతు భరోసా నిధులు విడుదల..

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇవాళ తుది విడత రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానుంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథ పురంలో జరిగే రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి నిధులను విడుదల చేయనున్నారు. ఈ సభలోనే సీఎం తుది విడత రూ.1,009 కోట్లు విడుదల చేయను న్నారు. ఇప్పటికే 8 ఎకరాల వరకు సాయం విడుదల కాగా మిగిలిన నిధులు ఇవాళ విడుదల కానున్నాయి. ఇక గతనెల 30న హైదరాబాద్ లోని శిల్ప కళావేదికలో జరిగిన సభలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖరీఫ్ పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా నిధుల పంపిణీ ఈ రోజుతో పూర్తి కానుంది. జూన్ 30న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. 9 రోజుల్లో దాదాపు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. చివరి విడతగా రూ.1,009 కోట్ల రైతు భరోసా నిధులను ఖాతాల్లో జమ చేయనున్నారు. దాంతో ఈ టార్గెట్ పూర్తి కానుంది. తొలిరోజు రెండు



ఎకరాల వరకు రూ. 878 కోట్లు విడుదల అయ్యాయి. ఆ తర్వాత వరుసగా 3, 4, 5, 6, 7 ఎకరాల వరకు సాయం అందజేశారు. ఇక మొత్తంగా చూస్తే రైతు భరోసా పథకం కింద ఖరీఫ్ పంట సాగుకు పంట పెట్టుబడి సాయం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల ఎకరాల మేరకు భూములు గల 74 లక్షల మంది రైతులకు సాయం చేకూరనుంది. వీటితో పాటు కొత్తగా నమోదయ్యే వారికి, సాంకేతిక కారణాలతో సాయం నిలిచిన వారి కి సైతం తర్వాత నిధులు విడుదల చేయను న్నారు. ఇదే విషయంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తాజాగా మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయం, అనుబంధ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయడమే ప్రజా ప్రభుత్వ ఆశయం అని తెలిపారు.

### కోహెడలో రూ.47.03 కోట్లతో

# ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు శంకుస్థాపన



**మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వాకిటి శ్రీహరి**

**బలగం టీవి, హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ మంచినీటి చేపల మార్కెట్‌కు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధు, రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్, ఫిషరీస్ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం, వారికి శాశ్వత ఉపాధి కల్పించడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముదిరాజుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనుకాడబోనని స్పష్టం చేశారు. మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు. సముద్రతీర ప్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా అంతర్గత రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కావడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానంలో ఉందని, ఈ ఎగుమతి కేంద్రం ద్వారా రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. దీంతో మత్స్యకారులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు తెలంగాణ చేపలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు.

ఈ కేంద్రంలో ఆధునిక శీతల గిడ్డంగులు, శుద్ధి యూనిట్లు, ప్యాకేజింగ్ కేంద్రాలు, శిక్షణా కేంద్రం, కస్టమ్స్ సదుపాయాలు, భారీ హోల్‌సేల్ మార్కెట్ తదితర ఆధునిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సుమారు రెండు వేల మంది వ్యాపారులు ఇక్కడ వ్యాపారం నిర్వహించే అవకాశం ఉండగా, లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకేజింగ్, రవాణా తదితర రంగాల్లో సుమారు ఐదు వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ మత్స్య రంగాన్ని ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేసే కీలక వేదికగా ఈ ప్రాజెక్టు నిలవడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### ఉజ్జయిని మహంకాళి

# బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలి

**లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు**

**బలగం టీవి, హైదరాబాద్**




తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బోనాల జాతరను భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు.

సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్న మంత్రి, ఆయన సూచనలకు అనుగుణంగా ఉత్సవాలను దేదీప్యమానంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

జూలై 19న ఘటం ఎదుర్కోలు, ఆగస్టు 2న బోనాల ఉత్సవాలు, ఆగస్టు 3న రంగం (భవిష్యవాణి), గజారోహణ మహోత్సవం కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. జూలై 19 నుంచి ఆగస్టు 3 వరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని దేవాదాయ శాఖకు సూచించారు.

లక్షలాదిగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. బోనాలు సమర్పించేందుకు వచ్చే శివసత్తులకు ప్రత్యేక క్యూలైన్, సులభ దర్శనం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించడంతో పాటు తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు, పటిష్ట పోలీసు బందోబస్తు వంటి అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బోనాల సందర్భంగా భక్తులు తీసుకువచ్చే దీపాల కారణంగా అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశముండటంతో అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని, అన్ని దేవాలయాల వద్ద అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

దేవాదాయ శాఖ భక్తులకు లడ్డూలు, వడలు, పులిహోర ప్రసాదాలను నిరంతరాయంగా అందుబాటులో ఉంచాలని, సమాచార ప్రసార శాఖ జాతర ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించాలని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాలు నిర్వహించాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, డీసీపీ రక్షితా కృష్ణమూర్తి, అడిషనల్ డీసీపీ రాములు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సేవా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సన్నాహక సమావేశానికి ముందు ఆలయానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అధికారులతో కలిసి బోనాల ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# నాసా టెక్నాలజీ పేరిట భారీ 'ఏసీ' స్కామ్..

**బ్రిటన్ ప్రజలకు ఆన్‌లైన్ టోకరా!**

**కేవలం 90 సెకన్లలోనే గది చల్లబడుతుందంటూ సోషల్ మీడియాలో ప్రకటనలు..**

**నిగ్గుతేల్చిన బీబీసీ పరిశోధనాత్మక కథనం..**

**అవి ఏసీలు కావు, కేవలం సాధారణ ఫ్యాన్లేనని వెల్లడి**

**బలగం టీవి, హైదరాబాద్**

లండన్: యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ప్రస్తుతం ఎండలు మండిపోతున్న వేళ, చల్లదనం కోసం చూస్తున్న అమాయక ప్రజలే లక్ష్యంగా ఒక అంతర్జాతీయ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. "నాసా (చీూూ) మాజీ ఇంజనీర్లు వినూత్నంగా రూపొందించారు", "కేవలం 90 సెకన్లలోనే గదిని ఐస్‌లా మార్చేస్తుంది" వంటి అత్యంత ఆకర్షణీయమైన అబద్ధపు ప్రకటనలతో ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోర్టబుల్ ఎయిర్ కండిషనర్ల (ఏసీ) అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, ఇదంతా అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో కూడిన ఓ పెద్ద స్కామ్ అని బ్రిటన్ మీడియా నిగ్గుతేల్చింది. ఈ వ్యవహారంపై ప్రఖ్యాత 'బీబీసీ' (దీదీజ) ప్రచురించిన ప్రత్యేక కథనం ప్రకారం.. ఈ పరికరాలు అసలు ఏసీలే కావని, కేవలం చౌకబారు సాధారణ ఫ్యాన్లు మాత్రమేనని స్పష్టమైంది.

**ఏఐ ఫోటోలతో బురిడీ.. వేలల్లో వసూళ్లు!**

ఈ మోసపూరిత ప్రకటనల్లో, చేతిలో ఇమిడిపోయే చిన్న పరికరాలను అత్యంత శక్తివంతమైన ఏసీలుగా చిత్రకరిస్తున్నారు. ఒక్కో పరికరానికి సుమారు 70 నుంచి 120 పౌండ్లు (మన కరెన్సీలో దాదాపు రూ. 7,000 నుంచి రూ. 12,000 వరకు) ధర వసూలు చేస్తున్నారు. వీటికి 'నాసా స్పేస్ టెక్నాలజీ' ఉందంటూ, తక్కువ విద్యుత్ వినియోగంతోనే ఇల్లు మొత్తం చల్లబడుతుందని నమ్మిస్తున్నారు. ఈ పరికరాలు సాంకేతికంగా అత్యాధునికంగా ఉన్నట్లు చూపించేందుకు.. లోపల రాగి తీగలు, మెటల్ బాక్సులు అమర్చినట్లుగా కృత్రిమ మేధ (ూక్ష్మీ)తో సృష్టించిన నకిలీ ఫోటోలను ప్రకటనల్లో వాడుతుండటం గమనార్హం.

**నిపుణుల పరిశోధనలో షాకింగ్ నిజాలు..**

వాస్తవానికి, ఇవి ఏసీలు కానే కావని టెక్నాలజీ నిపుణులు తేల్చారు. వీటిని "స్వాంప్ కూలర్లు" (ూఝుఎజూ జశీశీశ్రీవతీం) అని పిలిచే సాధారణ ఎవాపరేటివ్ కూలర్లుగా పేర్కొన్నారు. అంటే, ఒక చిన్న ఫ్యాన్‌కు తడి అట్ట లేదా స్పాంజ్ లాంటిదాన్ని అమర్చి, దాని ద్వారా గాలిని బయటకు పంపే నాసిరకం పరికరాలు. అసలైన ఏసీలలో గదిలోని వేడిని పూర్తిగా బయటకు పంపేందుకు కంప్రెసర్, ఎగ్జాస్ట్ పైపు వంటి సంక్లిష్ట వ్యవస్థలు ఉంటాయి. కానీ, ఈ నకిలీ డివైజ్‌లలో అలాంటిదేమీ ఉండదు. పైగా, ఇవి గదిలోని తేమను (ఎబఎఅఎట్ఎ) మరింత పెంచుతాయి. యూకే వంటి ఇప్పటికే తేమ ఎక్కువగా ఉండే వాతావరణంలో ఇవి గదిని చల్లబరచకపోగా, మరింత ఉక్కపోతను, శ్వాసకోస ఇబ్బందులను సృష్టిస్తాయి. "ప్రాపర్ డీఐవై" (ూతీశీజూవతీ ఇక్ష్మీ) ప్రముఖ యూట్యూబర్ స్టువర్ట్ మాథ్యూస్ వీటిని కొని స్వయంగా పరీక్షించి.. ఇవి "చౌకబారు విడిభాగాలతో, తప్పుడు శాస్త్రీయ సూత్రం ఆధారంగా పనిచేసే పనికిరాని ప్లాస్టిక్ డబ్బాలు" అని తేల్చిచెప్పారు.

**అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ అథారిటీ హెచ్చరిక..**

ఈ అంతర్జాతీయ మోసంపై యూకేకు చెందిన ప్రకటనల నియంత్రణ సంస్థ 'అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ అథారిటీ' వినియోగదారులను తీవ్రంగా హెచ్చరించింది. "నమ్మశక్యం కాని హామీలు, రహస్య ఆవిష్కరణల కథలు, ల్యాబ్‌లలో టెస్ట్ చేసినట్లు చూపే నకిలీ రివ్యూలు" వంటివి కనిపిస్తే డిజిటల్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇలాంటి మోసపూరిత వెబ్‌సైట్లపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ, నేరుగా జరిమానాలు విధించే చట్టపరమైన అధికారం తమకు లేదని ఏఎస్ఏ అశక్తత వ్యక్తం చేసింది. అందువల్ల ఆన్‌లైన్‌లో ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరం కొనే ముందు, కేవలం సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకుండా.. గూగుల్‌లో దానిపై ఉన్న స్వతంత్ర రివ్యూలను (క్ష్మీఅఎవజూవఅఎవత్ క్ష్మవజఅవషం) క్షుణ్ణంగా పరిశీలించడం చాలా ముఖ్యమని సైబర్ నిపుణులు సలహా ఇస్తున్నారు.

# 1600, 140 సిరీస్ ఫోన్ నెంబర్లపై గందరగోళానికి తెర..

**కేంద్రం కీలక స్పష్టత!**

**ఏ నంబర్ దేనికోసం కేటాయించారో నిగ్గుతేల్చిన 'ట్రాయ్'..**

**1600 సిరీస్ కాల్స్‌ను బ్లాక్ చేయడానికి వీల్లేదని ఆదేశం**

**బలగం టీవి, హైదరాబాద్**

ఇటీవలి కాలంలో మొబైల్ వినియోగదారులను ఎంతగానో గందరగోళానికి గురిచేస్తున్న 1600, 140 సిరీస్ ఫోన్ నంబర్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం శుక్రవారం కీలకమైన స్పష్టతనిచ్చింది. ఈ నంబర్ల కేటాయింపు, వాటి అసలు విధివిధానాలపై ప్రజల్లో, మీడియాలో జరుగుతున్న విస్తృత ప్రచారాన్ని నివృత్తి చేస్తూ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ఢక్షూాక్ష్మీ) ఒక వివరణాత్మక అధికారిక ప్రకటనను విడుదల చేసింది.

**1600 సిరీస్: కేవలం బ్యాంకింగ్, ప్రభుత్వ సేవల సమాచారం కోసమే!**

ట్రాయ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 1600 సిరీస్ నంబర్లను కేవలం సేవాపరమైన, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం కోసమే కేటాయించారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు చెందిన కార్పొరేట్ సంస్థలతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలు పౌరులకు అత్యవసర సమాచారాన్ని అందించేందుకు ఈ సిరీస్ ఫోన్ నంబర్లను వినియోగిస్తాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , సెబీ , ఐఆర్‌డీఏఐ వంటి ప్రభుత్వ నియంత్రణ సంస్థల పరిధిలోని సంస్థలు పంపే ముఖ్యమైన అలర్ట్‌లు, ఓటీపీలు ఈ నంబర్ల నుంచే వస్తాయి. వినియోగదారుల భద్రత, విశ్వసనీయతను పెంపొందించేందుకు.. 1600 సిరీస్ నుంచి వచ్చే కాల్స్‌ను టెలికాం ఆపరేటర్లు గానీ, ట్రూకాలర్ వంటి థర్డ్-పార్టీ యాప్‌లు గానీ బ్లాక్ చేయడం లేదా ఫిల్టర్ చేయడానికి వీల్లేదని ట్రాయ్ కఠినంగా స్పష్టం చేసింది.

**140 సిరీస్: పూర్తిగా ప్రచార (ప్రమోషనల్) కాల్స్!**

మరోవైపు, 140 సిరీస్ నంబర్లను పూర్తిగా వాణిజ్య ప్రకటనలు, మార్కెటింగ్ మరియు ప్రచార కాల్స్ కోసం మాత్రమే ప్రత్యేకంగా కేటాయించినట్లు ట్రాయ్ పేర్కొంది. ఒకవేళ వినియోగదారులు ఈ నంబర్ల నుంచి వచ్చే అవాంఛిత కాల్స్ ద్వారా ఇబ్బంది పడకూడదనుకుంటే.. 'డూ నాట్ డిస్టర్బ్' రిజిస్ట్రీ ద్వారా ఈ కాల్స్‌ను పూర్తిగా నియంత్రించుకోవచ్చని లేదంటే నిరోధించవచ్చని స్పష్టం చేసింది.

ఇటీవల దేశవ్యాప్తంగా స్పామ్ కాల్స్, అవాంఛిత వాణిజ్య కాల్స్‌పై మొబైల్ వినియోగదారులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో.. ఏవి కీలకమైన బ్యాంకింగ్/ప్రభుత్వ సేవా కాల్స్, ఏవి ప్రచార కాల్స్ అనే వ్యత్యాసాన్ని ప్రజలు సులభంగా గుర్తించేందుకే ఈ చారిత్రాత్మక వివరణ ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## కేపీహెచ్‌బీలో బంగారు తాకట్టు సంస్థలో భారీ మోసం

**ఖాతాదారుల బంగారాన్ని దుర్వినియోగం చేశారంటూ శాఖ మేనేజర్‌పై కేసు**

**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో గల ప్రముఖ బంగారు తాకట్టు ఆర్థిక సంస్థలో భారీ మోసం వెలుగుచూసింది. ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను శాఖ మేనేజర్ దుర్వినియోగం చేసి తమను ఆర్థికంగా నష్టపరిచారని బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేపీహెచ్‌బీ ఆరవ దశలోని శాఖ మేనేజర్ ప్రియాంక రెడ్డి ఈ మోసానికి సూత్రధారి అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని కస్టమర్లను నమ్మించి వారి నుంచి బంగారాన్ని డిపాజిట్ చేయించుకున్నట్లు సమాచారం. అనంతరం ఆ బంగారాన్ని తనకు సంబంధమున్న మరో ఆర్థిక సంస్థలో తాకట్టు పెట్టి, వచ్చిన నిధులను తన వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అక్రమ లావాదేవీల నిర్వహణ కోసం కస్టమర్ల ఫోన్లకు వచ్చే ఒక్కసారిగా వినియోగించే రహస్య సంకేత సంఖ్యలు కూడా మాయమాటలతో సేకరించినట్లు తెలుస్తోంది.

గురువారం ఓ వృద్ధుడు తాను తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించి తన బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వాలని కోరడంతో వ్యవహారం బయటపడింది. ఆ సమయంలో మేనేజర్ పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అనుమానం వచ్చిన ఇతర బాధితులు సైతం ఆమెను నిలదీశారు. తాము మోసపోయామని గ్రహించిన బాధితులంతా కలిసి కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సంస్థలో సమగ్ర లెక్కల పరిశీలన నిర్వహించిన తర్వాతే మోసం మొత్తం విలువపై స్పష్టత వస్తుందని, అది కోట్ల రూపాయల్లో ఉండే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో ఆ సంస్థలో బంగారం తాకట్టు పెట్టిన ఖాతాదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

## ఫ్లిప్‌కార్ట్‌పై సీసీఐకి ఫిర్యాదు

**పోటీని దెబ్బతీసే వ్యాపార విధానాలు అనుసరిస్తోందని 'ఫస్ట్' ఆరోపణ**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

భారత కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ)కు ఫిర్యాదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ అనుసరిస్తున్న వ్యాపార విధానాలు పోటీని దెబ్బతీసేలా, వివక్షాపూరితంగా ఉన్నాయని సంఘం ఆరోపించింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఫ్లిప్‌కార్ట్ జీఎస్టీ ఎగవేత ద్వారా సుమారు రూ.3,000 కోట్ల నిధులు సమకూర్చుకుందని, ఆ నిధులతో భారీ డిస్కౌంట్లు ఇస్తూ ఇతర విక్రయదారులను నష్టపరుస్తోందని 'ఫస్ట్' ఆరోపించింది. కేవలం 33 మంది విక్రయదారులకు ప్రాధాన్యత ఇస్తూ, నష్టానికి కూడా వస్తువులు విక్రయించే అవకాశాన్ని కల్పిస్తోందని పేర్కొంది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనల ప్రకారం ఫ్లిప్‌కార్ట్ కేవలం మార్కెట్‌ప్లేస్‌గా మాత్రమే పనిచేయాలని, కానీ వాస్తవంలో తానే సరుకులను నిల్వ చేసుకుని విక్రయిస్తున్నట్లు (ఇన్వెంటరీ-లెడ్ మోడల్) వ్యవహరిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఫ్లిప్‌కార్ట్, తాము దేశంలోని అన్ని చట్టాలు, నిబంధనలకు కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేసింది. ఏ నియంత్రణ సంస్థ విచారణకైనా పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. ప్రస్తుతం తమ ప్లాట్‌ఫామ్ ద్వారా 14 లక్షల మందికి పైగా విక్రయదారులు, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారులు లాభపడుతున్నారని పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ పబ్లిక్ లిస్టింగ్ (ఐపీవో) కోసం సన్నాహాలు చేస్తున్న సమయంలో ఈ ఫిర్యాదు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారీ ఈ-కామర్స్ సంస్థలపై పక్షపాతం, భారీ డిస్కౌంట్ల అంశాలపై ఇప్పటికే వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం సంస్థపై మరింత ఒత్తిడిని పెంచే అవకాశముందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలి

**నిజాయితీతో పనిచేసేవారే నిజమైన జర్నలిస్టులు: మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి**

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నీతి, నిజాయితీతో పనిచేస్తూ వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకునేవారే నిజమైన జర్నలిస్టులని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన ప్రసంగించారు. గతంలో కొందరు అక్రెడిటేషన్ కార్డులను అంగట్లో సరుకుగా మార్చి వాటి విలువను తగ్గించారని, ఆ చర్యల వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ వృత్తి నైతిక విలువలను కాపాడుకుంటూ సమాజానికి బాధ్యతాయుతంగా సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే విరాహత్ అలీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వీడియో జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరీశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సన్నీ, పూర్వ అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

**ప్రభుత్వాన్ని కోరిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్**

**బలగం టీవి, హైదరాబాద్**

జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఆర్టీసీ మరియు రవాణా శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. హుస్నాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, హైదరాబాద్ సచివాలయంలో రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవికి, బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం చాలా సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ, ప్రస్తుతం 50 శాతం మేర చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల వృత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, ఇతర రాష్ట్రాలకు ప్రయాణించే సందర్భంలో 1/3 రాయితీ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు.

## బహుభార్యత్వంపై 'అసోం' ఉక్కుపాదం..

**వారికి ప్రభుత్వ పథకాలు కట్!**

**ఉద్యోగులైతే సర్వీసు నుంచి డిస్మిస్.. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో సంచలన ప్రతిపాదనలు తెచ్చిన ప్రభుత్వం**

**బలగం టీవి, గువాహటి:**



బహుభార్యత్వం (ఒకటి కంటే ఎక్కువ పెళ్లిళ్లు చేసుకోవడం)పై అసోం రాష్ట్ర ప్రభుత్వం మరో అత్యంత కీలకమైన, కఠిన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది భార్యలు ఉన్న పురుషులకు ఇకపై ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించవని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి బహుభార్యత్వం పాటిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగం (సర్వీసు) నుంచి శాశ్వతంగా తొలగించనున్నట్లు (డిస్మిస్) సంచలన ప్రకటన చేసింది. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ మేరకు అధికారిక ప్రతిపాదనలు చేసింది.

**మహిళా సాధికారత కోసమే ఈ నిర్ణయం: ఆర్థిక మంత్రి**

అసోం ఆర్థిక మంత్రి జయంత మల్లా బారువా శుక్రవారం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుభార్యత్వం పాటిస్తున్న ఏ పురుషుడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు పూర్తిగా అనర్హుడవుతారని సభకు వెల్లడించారు. "సమాజంలో మహిళా సాధికారతను పెంపొందించడం, లింగ సమానత్వాన్ని (+వఅఎవతీ జునబఝశ్రీఔఎ) ప్రోత్సహించడంలో భాగంగానే ఈ విప్లవాత్మక చర్యలు తీసుకుంటున్నాం" అని ఆయన వివరించారు. ఈ కఠిన నిబంధన అమలు కోసం 'అసోం సర్వీసెస్ (డిసిప్లిన్ అండ్ అప్పీల్) రూల్స్-1964' చట్టానికి అవసరమైన సవరణలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సైతం ఆ తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.

**ఉల్లంఘిస్తే ఏడేళ్ల జైలు శిక్ష..**

రాష్ట్రంలో బహుభార్యత్వాన్ని పూర్తిగా అరికట్టేందుకు అసోం ప్రభుత్వం గత కొంతకాలంగా అత్యంత వ్యూహాత్మకంగా, కఠినంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే గత ఏడాది (2025) నవంబర్‌లోనే "అసోం బహుభార్యత్వ నిషేధ బిల్లు, 2025"ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం.. మొదటి భార్య బతికి ఉండగా ఆమెకు చట్టబద్ధంగా విడాకులు ఇవ్వకుండా రెండో వివాహం చేసుకోవడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.

**కొన్ని వర్గాలకు మినహాయింపు..**

అయితే, ఈ చట్టం అమలులో స్థానిక సంస్కృతులను పరిగణనలోకి తీసుకున్నారు. అసోం పరిధిలోని కొన్ని ప్రత్యేక షెడ్యూల్డ్ తెగలకు, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలోకి వచ్చే గిరిజన ప్రాంతాలకు మాత్రం ఈ చట్టం నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. మిగిలిన అన్ని వర్గాల ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కొత్త బడ్జెట్ నిబంధనలు తక్షణమే వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## జూలై 14న అంతరిక్ష కేంద్రానికి అనిల్ మీనన్ ప్రయాణం

**భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి ఎనిమిది నెలల మిషన్‌లో భాగస్వామ్యం**

**బలగం టీవి, వాషింగ్టన్**



49 ఏళ్ల అనిల్ మీనన్ అమెరికాలోని మిన్నియాపోలిస్‌లో భారతీయ, ఉక్రెయిన్ వలసదారుల దంపతులకు జన్మించారు. ఆయన అత్యవసర వైద్య నిపుణుడిగా, అమెరికా స్పేస్ ఫోర్స్‌లో కల్నల్‌గా సేవలందించారు. అమెరికా వైమానిక దళంలో పనిచేసిన సమయంలో అఫ్గానిస్థాన్‌లోని ముందస్తు సైనిక శిబిరాల్లో విధులు నిర్వహించారు. అలాగే హిమాలయన్ రెస్క్యూ అసోసియేషన్‌తో కలిసి ఎవరెస్ట్ పర్వతారోహకులకు వైద్య సేవలు అందించారు. రోటరీ అంబాసడోరియల్ స్కాలర్‌గా భారత్‌లో ఒక సంవత్సరం గడిపిన ఆయన, పోలియో టీకా కార్యక్రమాల అధ్యయనం, అమలులో కూడా సహకరించారు.

ఈ మిషన్‌లో అనిల్ మీనన్‌తో పాటు రష్యాకు చెందిన వ్యోమగాములు ప్యోతర్ డుబ్రోవ్ మరియు అన్నా కికినా కూడా అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. అనిల్ మీనన్ 2014లో నాసాలో ఫ్లైట్ సర్జన్‌గా సేవలు ప్రారంభించారు. 2018లో స్పేస్‌ఎక్స్‌లో చేరి సంస్థ వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2021 డిసెంబర్‌లో నాసా వ్యోమగామిగా ఎంపికైన ఆయన, రెండేళ్లపాటు ప్రత్యేక శిక్షణ పూర్తి చేశారు. అంతరిక్ష కేంద్రంలో ఆయన సూక్ష్మ గురుత్వాకర్షణ ప్రభావాలపై పలు శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా రక్తప్రసరణ, సిరల నిర్మాణం, రక్తంలోని మార్పులపై పరిశోధనలు చేయనున్నారు.

# జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

**అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహించరాదు: ఎస్పీ మహేష్ బి. గితే**



**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జూలై 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం కూడా నిషేధమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించి చట్ట నిబంధనలను పాటించాలని ఎస్పీ మహేష్ బి. గితే విజ్ఞప్తి చేశారు.




# ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ విధులు, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా సమీక్షించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ఆస్తి నేరాలు, చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలందించాలని ఎస్పీ పేర్కొన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ లక్ష్మణ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన జిల్లా విద్యాధికారిని కలిసిన టీజీపేట జిల్లా నాయకులు

**క్రీడా వసతుల కల్పన, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ మొండయ్యను తెలంగాణ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం (టీజీపేట) జిల్లా శాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన క్రీడా వసతులు, క్రీడా సామగ్రి కల్పించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నిర్వహించనున్న పాఠశాల స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలకు విద్యాశాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీపేట రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తడుకల సురేష్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

స్థానిక మానేరు నది తీరంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన 13వ వార్షికోత్సవ మహోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం సమర్పించి ఆశీస్సులు పొందారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే విధంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహిస్తున్న సిరిసిల్ల గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులను అభినందించారు. భక్తుల కోరికలు తీర్చే ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలందరూ తమ తమ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్ర నారాయణ గౌడ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుర్ర రాజు గౌడ్, సిరిసిల్ల గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర, జోనల్ స్థాయి పోటీల్లో జిల్లా పోలీసుల ప్రతిభ

**విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**




రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది విశేష ప్రతిభ కనబర్చడంపై జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు పతకాలు అందజేసి అభినందించారు.

మల్కాజిగిరి కమిషనరేట్‌లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు మొత్తం మూడు పతకాలు సాధించారు. రిజర్వ్ కానిస్టేబుల్ దేవరాజ్ యోగా విభాగంలో స్వర్ణ పతకం, ఆర్ఎస్ఐ శ్రీనివాస్ ఆర్మ్ రెజ్లింగ్‌లో కాంస్య పతకం, ఆర్మ్ కానిస్టేబుల్ సంతోష్ పవర్ లిఫ్టింగ్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా కరీంనగర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్ఐ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు శేఖర్, హరీష్, కిరణ్‌లు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చగా, ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, ఆర్ఐ (అడ్మిన్) సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దళితవాడలను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం




**ప్రతి వ్యక్తికి 12 కిలోల బియ్యం, అర్హులందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్**

**బలగం టీవి, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దళితవాడలను సందర్శించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, గ్రామాల్లో వ్యవసాయ కూలీలు, పేద ప్రజలకు కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న ఆరు కిలోల బియ్యం కుటుంబాల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని, ప్రతి వ్యక్తికి 12 కిలోల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను కూడా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామానికి చెందిన సుంకపాక రాములు, సుంకపాక అంజయ్య, సుంకపాక దేవయ్య, సుంకపాక అశోక్, పొత్తూరు యాదగిరి, బొడ్డు దేవయ్య, దోమకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 13 కేసులు

**10 రోజుల్లో 37 మంది చిన్నారుల రక్షణ..**

**ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి**

**అదనపు ఎస్పీ చంద్రయ్య**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గడిచిన పది రోజుల్లో 37 మంది బాలలను రక్షించి బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించినట్లు అదనపు ఎస్పీ చంద్రయ్య తెలిపారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని పనిచేయిస్తున్న యజమానులపై 13 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ బృందంలోని వివిధ శాఖల అధికారులతో అదనపు ఎస్పీ చంద్రయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లాలోని పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు, తప్పిపోయిన బాలలను గుర్తించి వారికి రక్షణ కల్పిస్తూ తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జూలై 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పోలీసు శాఖతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ తదితర ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి తనిఖీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎస్ఐలు ప్రేమానందం, లక్ష్మీపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామదేవత గంగమ్మ తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ సంప్రదాయం ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, కుటుంబాల్లో ఆనందం నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామంపై ప్రకృతి విపత్తులు, అంటువ్యాధులు, ప్రమాదాలు సంభవించకుండా కరుణ చూపాలని, ప్రతి ఇంటా ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని వేడుకున్నారు. గ్రామ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



# ఆటో కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ అమలు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్**

**బలగం టీవి, జగిత్యాల**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆటో రిక్షా కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ధ్యావర శ్రీనివాస్, కార్యదర్శి ఎండీ పాషాతో పాటు యూనియన్ సభ్యులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఆటో రిక్షా కార్మికులకు పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చి 30 నెలలు గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలులో ప్రభుత్వం విఫలమైందని, దాని ఫలితంగా ఆటో డ్రైవర్లు అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆటో కార్మికులకు పెన్షన్‌తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మేనిఫెస్టో హామీలను అమలు చేసి ఆటో కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని కోరారు.

# వృద్ధురాలి నేత్రదానంతో కుటుంబం మానవత్వం చాటుకుంది

**బలగం టీవి, పోతంగల్**



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని చైతన్‌నగర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు రమారాణి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషాద సమయంలో ఆమె కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి నేత్రదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

రమారాణి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు మల్లాది రాంబాబు మరియు మల్లాది రంగబాబు ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ చైర్మన్ రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన బోధన్ లయన్స్ క్లబ్ ఆసుపత్రికి సమాచారం అందజేయడంతో వైద్య సిబ్బంది చేరుకుని రమారాణి నేత్రాలను సేకరించారు. ఈ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం లభించిందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. రమారాణి కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# 12, 13 తేదీల్లో ఓదెల మల్లికార్జున స్వామి పెద్దపట్టం బ్రహ్మోత్సవాలు

**వైభవంగా ముగియనున్న నాలుగు నెలల జాతర**

**బలగం టీవి, ఓదెల**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రాలలో ఒకటైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఈ నెల 12, 13 తేదీల్లో పెద్దపట్టం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. గత మార్చి నెలలో ఉగాది పర్వదినాన ప్రారంభమైన స్వామివారి జాతర నాలుగు నెలల పాటు ప్రతి ఆదివారం, బుధవారం వైభవంగా కొనసాగింది. వేసవి కాలమంతా జరిగిన ఈ జాతరకు భారీగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

జూలై రెండో ఆదివారం జరిగే పెద్దపట్టం బ్రహ్మోత్సవాలతో ఈ ఏడాది జాతర ముగియనుంది. ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానుండటంతో ఆలయ ఆవరణలో గత వారం రోజులుగా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఈ నెల 12న రాత్రి 8 గంటలకు శ్రీ భద్రకాళి ఆవాహన నిర్వహించనుండగా, రాత్రి 10 గంటల నుంచి పెద్దపట్టం కార్యక్రమం జరుగుతుంది. 13న తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండం దాటుట, అనంతరం దక్షయాగ కథ శ్రవణం, గెలుపు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగుతాయి. పెద్దపట్టం కార్యక్రమాన్ని ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో నిర్వహించనున్నారు. ఇందుకు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో సదయ్య, ధర్మకర్తలు, ఉద్యోగులు, అర్చకులు, ఒగ్గు పూజారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. ఆలయం పరిసరాలను శుభ్రపరచడంతో పాటు ఆలయం నుంచి ఓదెల రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక పూజల నిర్వహణ కోసం వివిధ ప్రాంతాల నుంచి వేద పండితులను ఆహ్వానించారు.

# లార్డ్స్ టెస్టులో భారత్ ‘285’ ఆలౌట్..

**మంధాన, హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మల అర్ధ శతకాల జోరు.. మొదటి రోజు ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 21/1..**

**264 పరుగుల వెనకంజలో ఇంగ్లాండ్**

**తొలిరోజు ఇంగ్లాండ్‌కు క్రాంతి గౌడ్ షాక్!**

**బలగం టీవీ, లండన్**

క్రికెట్ మక్కా లార్డ్స్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య ప్రారంభమైన చారిత్రాత్మక ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళల జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 74.5 ఓవర్లలో 285 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ జట్టు.. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టు భారత్ కంటే ఇంకా 264 పరుగులు వెనకంజలో ఉంది.

**ముగ్గురు సీనియర్ల హాఫ్ సెంచరీలు..**

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, భారత్‌కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్లోనే ఓపెనర్ షఫాలీ వర్మ (0) డకౌట్ కాగా, యస్తికా భాటియా (12) కూడా నిరాశపరిచింది. 37 పరుగులకే 2 వికెట్లు పడినా.. 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ఓపెనర్ స్మృతి మంధాన (83) అద్భుతమైన క్లాస్ ఇన్నింగ్స్‌తో పట్టుదలగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (35)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దిన స్మృతి.. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (58)తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. స్మృతి, హర్మన్‌ప్రీత్ ఇద్దరూ అర్ధ శతకాలతో పటిష్ట పునాది వేశారు.

**టెయిలెండర్లతో దీప్తి శర్మ ఒంటరి పోరాటం..**

భోజన విరామం (లంచ్) తర్వాత సెంచరీకి చేరువైన స్మృతి



మంధానను ఇస్సీ వాంగ్ అవుట్ చేసింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (57) బాధ్యతాయుతంగా ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అవుట్ అయినప్పటికీ.. దీప్తి శర్మ లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి ఒంటరి పోరాటం చేస్తూ స్కోరును 280 దాటించింది. అయితే ఒకే ఓవర్లో దీప్తిని, క్రాంతి గౌడ్‌ను అవుట్ చేసిన ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లిస్టోన్ (3/68) భారత ఇన్నింగ్స్‌కు తెరదించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో సోఫీకి మూడు వికెట్లు దక్కగా.. లారెన్ ఫైలర్, ఇస్సీ వాంగ్, మేడీ విల్లియర్స్ తలో 2 వికెట్లు పడగొట్టారు.

**క్రాంతి గౌడ్ మెరుపు బౌలింగ్.. బీమౌంట్ అవుట్!**

భారత్‌ను 285 పరుగులకు కట్టడి చేసిన ఉత్సాహంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఓపెనర్లకు భారత బౌలర్లు గట్టి షాక్ ఇచ్చారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత బౌలర్ క్రాంతి గౌడ్ అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ టామీ బీమౌంట్ (2)ను ఎల్బీడబ్ల్యూ (ఎల్బీడబ్ల్యూ)గా పెవిలియన్ పంపింది. దీంతో 5 పరుగులకే ఇంగ్లాండ్ తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం ఓపెనర్ ఎమ్మా లాంబ్, నైట్ నైట్‌వాచ్‌మన్ ప్రొటెక్ట్ చేస్తూ మొదటి రోజు ఆటను ముగించారు. శనివారం (రెండో రోజు) భారత బౌలర్లు మరిన్ని వికెట్లు తీసి ఇంగ్లాండ్‌పై ఒత్తిడి పెంచాలని చూస్తున్నారు.

# స్మృతి మంధాన ‘ట్రిపుల్ సెంచరీ మ్యాచ్

**అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన రికార్డు!**

**లార్డ్స్ టెస్టులో 300వ మ్యాచ్ మైలురాయిని అందుకున్న ‘వైస్ కెప్టెన్’..**

**ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా సరికొత్త చరిత్ర**



**బలగం టీవీ, లండన్**

టీమిండియా మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. క్రికెట్ మక్కాగా పిలిచే లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ ద్వారా ఆమె ఒక అరుదైన మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న అత్యంత పిన్న వయస్కురాలైన (29 ఏళ్లు) ప్రపంచ క్రికెటర్‌గా స్మృతి మంధాన రికార్డులకెక్కింది. ఓవరాల్‌గా ప్రపంచ మహిళా క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్న 12వ ఆటగాడిగా ఆమె గుర్తింపు పొందింది.

**2017లో అదే లార్డ్స్‌లో భయం.. నేడు గర్వంగా: మంధాన భావోద్వేగం**

టాస్ ముగిసిన అనంతరం ఈ చారిత్రాత్మక రికార్డుపై స్మృతి మంధాన ఎంతో భావోద్వేగంగా మాట్లాడింది. “గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. సాధారణంగా ఏ ప్లేయర్ కూడా అన్ని ఫార్మాట్లలో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనేది లెక్కపెట్టుకోరు. లార్డ్స్ అనగానే నాకు 2017 వన్డే ప్రపంచకప్ ఫైనల్ గుర్తొస్తుంది. ఆ టోర్నీలో నేను సరిగ్గా ఆడలేదు, దాంతో అసలు మళ్లీ నాకు టీమిండియా జెర్సీ ధరించే అవకాశం వస్తుందా లేదా అనే అనిశ్చితి నెలకొంది. అలాంటి కఠిన పరిస్థితుల నుంచి పుంజుకొని, మళ్లీ ఇదే లార్డ్స్ మైదానంలో నా 300వ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప అనుభూతి మరొకటి లేదు. మైదానంలోకి వెళ్లిన ప్రతీసారి సెంచరీ చేసినా, డకౌట్ అయినా.. మళ్లీ సున్నా నుంచే మొదలు పెట్టాలి. దేశం తరపున ఎల్లప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నిస్తాను” అని వివరించింది. ఈ ప్రతిష్టాత్మక ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. దాంతో మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ పరుగులేమీ చేయకుండానే ‘డకౌట్’గా వెనుదిరిగింది. అయితే, ఒకవైపు వికెట్ పడినా తన 300వ మ్యాచ్‌ను గుర్తుండిపోయేలా మార్చుకుంటూ స్మృతి మంధాన లార్డ్స్ మైదానంలో అద్భుతమైన షాట్లతో కదం తొక్కింది. బాధ్యతాయుతమైన ఆటతో హాఫ్ సెంచరీ (అర్ధ శతకం) పూర్తి చేసుకుని.. సహచర బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను నిలకడగా ముందుకు నడిపిస్తోంది.

**తెలుగు తేజం ‘శ్రీచరణి’ లీగ్ అరంగేట్రం..**

ఈ మ్యాచ్ ద్వారా భారత మహిళల క్రికెట్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు క్రీడాకారిణి శ్రీచరణి ఈ టెస్టు ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం (ఐఎఓఎ) చేసింది. అలాగే గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ యస్తికా భాటియా తిరిగి తుది జట్టులోకి చేరింది. సుదీర్ఘ కాలం తర్వాత లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ ఏకైక మహిళల టెస్టులో భారత్ భారీ స్కోరు సాధించి పట్టు బిగించాలని పట్టుదలగా ఉంది.

# ఫైనల్లోకి ‘ హైదరాబాద్..ఈ ఛాంపియన్స్’!



**క్వాలిఫయర్-2లో కరీంనగర్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం..**

**కెప్టెన్ అభిరథ్ రెడ్డి (82) ‘ధనాధన్’ ఇన్నింగ్స్..**

**ఆదివారం ఖమ్మం ఏసెస్‌తో టైటిల్ ఫైట్**

**బలగం టీవీ, హైదరాబాద్**

శ్రీనిధి యూనివర్సిటీ టీజీ 20 (౬+20) లీగ్‌లో ఊహించినట్టే హై-వోల్టేజ్ గ్రాండ్ ఫైనల్ లైన్ క్లియర్ అయింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2 పోరులో ‘హైదరాబాద్ ఈ ఛాంపియన్స్’ జట్టు అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కరీంనగర్ డైమండ్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. క్వాలిఫయర్-1 ఓటమి నుంచి త్వరగానే కోలుకున్న హైదరాబాద్.. సగర్వంగా ఫైనల్లో అడుగుపెట్టింది. కరీంనగర్ నిర్దేశించిన 158 పరుగుల మోస్తరు లక్ష్యాన్ని హైదరాబాద్ కేవలం 15.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఊదేసింది.

**కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అభిరథ్ రచ్చ.. ఓపెనర్ల మెరుపులు!**


ఛేదనలో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ ఓపెనర్లు అభిరథ్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి తొలి ఓవర్ నుంచే కరీంనగర్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరి ధనాధన్ బౌండరీల ధాటికి కేవలం 10 ఓవర్లలోనే హైదరాబాద్ స్కోరు 100 మార్కును దాటింది. ఈ క్రమంలోనే కెప్టెన్ అభిరథ్ రెడ్డి మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సాయి వికాస్ 45 పరుగుల వద్ద అవుట్ అయినప్పటికీ, ఆ తర్వాత వచ్చిన వైష్ణవ్ (25)తో కలిసి అభిరథ్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. గెలుపు ముంగిట అభిరథ్ (82 పరుగులు) అవుట్ అయినా, వైష్ణవ్ మ్యాచ్‌ను సునాయాసంగా ముగించాడు. కరీంనగర్ బౌలర్లలో అఖిల్ సంకోజు, శుభమ్ శర్మ చెరో వికెట్ దక్కించుకున్నారు.

**తన్మయ్ అగర్వాల్ ఫెయిల్.. కరీంనగర్ కట్టడి**

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కరీంనగర్ డైమండ్స్‌కు గట్టి షాక్ తగిలింది. గత మ్యాచ్ సెంచరీ హీరో, ఆరెంజ్ క్యాప్ హోల్డర్ తన్మయ్ అగర్వాల్ (10)ను షణ్ముఖ అశ్విన్ త్వరగానే బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత హెచ్.కె. సింహ (38), శుభమ్ శర్మ (31 నాటౌట్), సాత్విక్ రెడ్డి (28), రాహుల్ (28) పర్వాలేదనిపించినా.. హైదరాబాద్ బౌలర్లు అజయ్ దేవ్ గౌడ్, షణ్ముఖ, ప్రణవ్ వర్మలు పదునైన బౌలింగ్‌తో కట్టడి చేశారు. దీంతో కరీంనగర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 157 పరుగులకే పరిమితమైంది. హైదరాబాద్ బౌలర్లలో అజయ్, షణ్ముఖ, ప్రణవ్ తలో 2 వికెట్లు, అఖిల్ రాథోడ్ ఒక వికెట్ పడగొట్టారు.

**ఆదివారమే ‘మహా’ ఫైనల్!**

ఆదివారం (జూలై 12) రాత్రి 7.15 గంటలకు ఈ లీగ్ చారిత్రాత్మక గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టైటిల్ కోసం ‘అన్విత ఖమ్మం ఏసెస్’ - ‘హైదరాబాద్ ఈ ఛాంపియన్స్’ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇరుజట్లు తలపడటం ఇది మూడోసారి. గ్రూప్ స్టేజ్‌లో హైదరాబాద్ నెగ్గగా, క్వాలిఫయర్-1లో ఖమ్మం విజయం సాధించింది. రెండు బలమైన జట్లు తలపడుతుండటంతో ఫైనల్ పోరు రసవత్తరంగా మారడం ఖాయం. కాగా, ఈ మెగా ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలో టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకులు, సింగర్స్‌తో భారీ సాంస్కృతిక కార్యక్రమం ఉండనుండటం విశేషం.




# మూడు ప్రముఖ క్రికెట్ స్టేడియాలపై ‘ఎన్జీటీ’ నిషేధం!

**రాయ్‌పూర్, జైపూర్, ముంబయి మైదానాలకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ భారీ షాక్..**

**భూగర్భ జలాల దుర్వినియోగం, నోటీసులకు స్పందించకపోవడమే కారణం**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ, భూగర్భ జలాల వినియోగంపై వివరణ ఇవ్వడంలో విఫలమైన మూడు ప్రముఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాలకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (చీ+ు) భారీ షాకిచ్చింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు, తమ ముందస్తు అనుమతి లేకుండా ఆయా మైదానాలలో ఎలాంటి క్రీడా కార్యకలాపాలు (మ్యాచ్‌లు, ప్రాక్టీస్) నిర్వహించకూడదంటూ రాయ్‌పూర్ ‘షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం’, జైపూర్ ‘సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం’, ముంబయి ‘డీవై పాటిల్ స్టేడియం’లపై ఎన్జీటీ శుక్రవారం కఠిన నిషేధం విధిస్తూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

**మంచినీటితో పిచ్‌ల నిర్వహణ.. ‘ఎన్జీటీ’ సీరియస్!**

ఎన్జీటీ ఛైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, బోర్డు సభ్యుడు అఫ్రోజ్ అహ్మద్‌లతో కూడిన ధర్మాసనం ఈ సంచలన తీర్పునిచ్చింది. నిబంధనల ప్రకారం.. క్రికెట్ మైదానాలు, పిచ్‌ల నిర్వహణకు మురుగునీటి శుద్ధి కర్మాగారం నుంచి శుద్ధి చేసిన రీసైకిల్ నీటిని మాత్రమే ఉపయోగించాలి. కానీ, ఈ స్టేడియాలు దానికి విరుద్ధంగా భూగర్భ జలాలు లేదా విలువైన తాగునీటిని (మంచినీటిని) వాడుతున్నట్లు తేలింది. దీనికి తోడు భూగర్భ జలాల పునరుద్ధరణ (ఘేవతీ ఝుతీజవర్‌ఱఅష్ర), వర్షపు నీటి నిల్వ వ్యవస్థలను ఏర్పాటు చేయకపోవడంపై వివరణ కోరుతూ గత ఏప్రిల్‌లోనే ఎన్జీటీ దేశంలోని 6 ప్రముఖ స్టేడియాలకు నోటీసులు జారీ చేసింది.

**నోటీసులు బేఖాతరు.. సీజీడబ్ల్యూఏ నివేదిక**

ఇటీవల జరిగిన విచారణలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ (జ+ఔూ) తరపు న్యాయవాది ట్రైబ్యునల్‌కు కీలక విషయాలు నివేదించారు. పదేపదే నోటీసులు పంపినప్పటికీ, భారీగా జరిమానాలు విధించినప్పటికీ రాయ్‌పూర్, జైపూర్, ముంబయి స్టేడియాల యాజమాన్యాలు కనీసం స్పందించలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

**స్పందించిన మిగతా మూడు స్టేడియాలు:**

లఖ్‌నవూ (ఏకానా స్టేడియం): ఎన్జీటీ నోటీసులకు తగిన సమాధానాన్ని దాఖలు చేసింది.

దిల్లీ (అరుణ్ జైట్లీ స్టేడియం): సమాధానం సమర్పించింది. అయితే సీజీడబ్ల్యూఏ దీనిపై మరింత సమాచారం కోరింది.

కటక్ (బారాబతి స్టేడియం): సమాధానం దాఖలు చేయడానికి 4 వారాల సమయం కోరింది.

**దేశంలో తీవ్ర నీటి కొరత ఉంది.. బాధ్యత లేదా?**

ఈ సందర్భంగా ఎన్జీటీ ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. “దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న తీవ్రమైన నీటి కొరత సమస్యను దృష్టిలో ఉంచుకుని, ఈ స్టేడియాలు బాధ్యతగా స్పందించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయని మేం ఆశించాము. కానీ ట్రైబ్యునల్, సీజీడబ్ల్యూఏ నుంచి పదేపదే హెచ్చరికలు వెళ్లినా ఈ మూడు స్టేడియాల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. అందుకే తదుపరి విచారణ తేదీ వరకు వీటిపై క్రీడా నిషేధం విధిస్తున్నాం” అని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను ట్రైబ్యునల్ ఆగస్టు 17కు వాయిదా వేసింది.

# భారత గడ్డపై ‘బిగ్‌బాష్ లీగ్’..

**చెన్నై చేపాక్‌లో తొలి మ్యాచ్!**

**ఇరుదేశాల ప్రధానుల భేటీ**

**డిసెంబర్ 12న భారత్‌లో బీబీఎల్ బోణీ..**

**బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా చారిత్రాత్మక నిర్ణయం**

**బలగం టీవీ, హైదరాబాద్**

క్రికెట్‌ను అమితంగా ప్రేమించే భారతీయ క్రీడాభిమానులకు మరో సరికొత్త టీ20 విందు సిద్ధమైంది. మన ఐపీఎల్ తరహాలోనే ఆస్ట్రేలియా గడ్డపై అత్యంత ప్రజాదరణ పొందిన ‘బిగ్‌బాష్ లీగ్’ మ్యాచ్‌లకు తొలిసారిగా భారత దేశం వేదిక కానుంది. ఈ ఏడాది డిసెంబర్ 12న జరగనున్న బీబీఎల్ సరికొత్త సీజన్ ఆరంభ పోరుకు చెన్నైలోని ప్రతిష్టాత్మక చేపాక్ (చిదంబరం) స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇరుదేశాల ప్రధాన మంత్రులు నరేంద్ర మోడీ, ఆంటోనీ అల్బనీస్‌ల ద్వైపాక్షిక భేటీ అనంతరం ఈ మెగా మ్యాచ్ నిర్వహణపై అధికారిక స్పష్టత వచ్చింది.

**మొదటి మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్, మెల్‌బోర్న్ రెనెగ్రేడ్స్ ఢీ!**

భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య దౌత్య, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంలో భాగంగా క్రీడా కార్యక్రమాల మార్పిడి ఒప్పందం (రాజూశీలీం జుఞఎష్ఖుఅస్త్రవ చాస్త్రతీవవఎవఅ్) నడుస్తోంది. ఇందులో భాగంగానే భారత్‌లో ఒక బీబీఎల్ మ్యాచ్ నిర్వహించాలని క్రికెట్ ఆస్ట్రేలియా (జూు) ప్రతిపాదించగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజక్ష్మీ), తమిళనాడు క్రికెట్ సంఘం (ుచీజూు)లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. డిసెంబర్ 12న చెన్నై వేదికగా జరిగే ఈ చారిత్రాత్మక తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ పెర్త్ స్కార్చర్స్, మెల్‌బోర్న్ రెనెగ్రేడ్స్ జట్లు తలపడనున్నాయి.



**లీగ్‌కు మరింత క్రేజ్ తేవడమే లక్ష్యం..**

ఈ అద్భుత పరిణామంపై బీబీఎల్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డాబ్సన్ స్పందిస్తూ.. “భారత్‌లో ఆస్ట్రేలియా లీగ్ మ్యాచ్ నిర్వహించడం కొందరికి ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ క్రికెట్‌కు అపారమైన ఆదరణ ఉన్న ఇండియాలో ఆడటం ఏ దేశ ఆటగాడికైనా ఒక కల. ఆస్ట్రేలియాలో ఐపీఎల్‌కు ఎంత క్రేజ్ ఉందో.. ఇండియాలో బీబీఎల్‌కు అంతే గుర్తింపు తేవడం కోసం ఈ వినూత్న ప్రయత్నం చేస్తున్నాం” అని వ్యాఖ్యానించారు.

**‘మే’ నెలలోనే వేదిక పరిశీలన పూర్తి..**

ఈ మ్యాచ్ నిర్వహణ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం గత మే నెలలోనే చెన్నైలో పర్యటించింది. చేపాక్ స్టేడియంలోని అత్యాధునిక వసతులు, పిచ్ సౌకర్యాలు, భద్రత మరియు ప్రేక్షకుల ఆదరణ వంటి అంశాలను సీఏ బృందం స్వయంగా పరిశీలించింది. ఆ సమయంలో బీసీసీఐ ప్రతినిధులు మిథున్ మిన్హస్, తాత్కాలిక సీఈఓ హేమంగ్ అమిన్‌లు ఆసీస్ బృందానికి ఇక్కడి ఏర్పాట్లను వివరించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రాబోయే రోజుల్లో మరిన్ని విదేశీ లీగ్ మ్యాచ్‌లు భారత్‌కు వచ్చే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.



# తిలక్ వర్మ జట్టుకు భారంగా మారాడు..

**దినేష్ కార్తీక్ సంచలన వ్యాఖ్యలు**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సతమతమవుతున్న టీమిండియా టీ20 వైస్ కెప్టెన్, తెలుగు తేజం తిలక్ వర్మపై మాజీ క్రికెటర్, ఆర్‌సీబీ (క్ష్మజదీ) మెంటార్ దినేష్ కార్తీక్ తీవ్ర విమర్శలు గుప్పించాడు. ప్రస్తుతం తిలక్ వర్మ జట్టుకు ఒక సమస్యగా (భారంగా) మారాడని, ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న అతనికి ఆఖరి మ్యాచ్‌లో రెస్ట్ ఇచ్చి మరో యువ ప్లేయర్‌కు అవకాశం ఇవ్వాలని సూచించాడు. నాలుగో టీ20లోనూ భారత్ ఓడిపోయి సిరీస్ సమర్పించుకున్న నేపథ్యంలో డీకే చేసిన ఈ వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఈ ఏడాది ఆరంభంలో వన్ డౌన్ (మూడో స్థానం) లో బ్యాటింగ్ చేస్తూ అద్భుత ఫామ్‌లో ఉన్న తిలక్ వర్మను, ఆ తర్వాత ఐదో స్థానానికి మార్చారు. అప్పటి నుంచే తిలక్ బ్యాటింగ్ పతనం ప్రారంభమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన నాలుగు టీ20ల్లో తిలక్ వరుసగా 13, 24, 3, 11 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం తిలక్ మాత్రమే కాకుండా, లోయర్ ఆర్డర్‌లో వస్తున్న శివమ్ దూబే సైతం 100 కంటే తక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ జట్టుపై ఒత్తిడి పెంచుతున్నాడని కార్తీక్ దుయ్యబట్టాడు. నిజానికి ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 లోనూ, ఆ తర్వాత జరిగిన ఐపీఎల్‌లోనూ తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. ఇటీవలే ఇండియా-ఎ కెప్టెన్‌గా శ్రీలంక పర్యటనలో ముక్కోణపు వన్డే సిరీస్‌లో 55 సగటుతో 275 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇంటర్నేషనల్ లీగ్ ఆరంభ మ్యాచ్‌లోనూ విధ్వంసకర సెంచరీ బాదాడు. కానీ, ఆ తర్వాతి ఐర్లాండ్ సిరీస్, ఇప్పుడు జరుగుతున్న ఇంగ్లండ్ టూర్‌లో ఆ జోరును కొనసాగించలేక పూర్తిగా చేతులెత్తేశాడు.

**ఆఖరి టీ20లో మార్పులు ఖాయం.. నంబర్ 1 ర్యాంక్‌కు ముప్పు!**

“టీమిండియా మేనేజ్‌మెంట్ ఆకస్మాత్తుగా జట్టు ఫామ్ కోల్పోవడానికి గల కారణాలను విశ్లేషించుకోవాలి” అని దినేష్ కార్తీక్ అన్నాడు. “ఆఖరిదైన ఐదో టీ20కి భారత తుది జట్టులో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. తిలక్ వర్మను తప్పించి అతని స్థానంలో ముంబై యువ బ్యాటర్ సూర్యాన్ష్ షెడ్జేకు అవకాశం ఇవ్వవచ్చు. అలాగే శివమ్ దూబేకు కూడా రెస్ట్ ఇచ్చి సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఈ ఆఖరి టీ20లోనూ భారత్ ఓడిపోతే అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తన ‘నెంబర్ వన్’ ర్యాంక్‌ను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది” అని కార్తీక్ హెచ్చరించాడు.

# ఫిఫా వరల్డ్‌కప్ సెమీస్‌లోకి ఫ్రాన్స్ జైత్రయాత్ర..

**క్వార్టర్స్‌లో మొరాక్కోపై 2-0తో ఘన విజయం..**

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రపంచ ఫుట్‌బాల్ సమరంలో డిఫెండింగ్ పరాక్రమంతో దూసుకుపోతున్న ఫ్రాన్స్ జట్టు మరోసారి తన సత్తా చాటింది. గురువారం బోస్టన్ స్టేడియంలో జరిగిన హై-వోల్టేజ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ 2-0 గోల్స్ తేడాతో మొరాక్కోను చిత్తు చేసి, సగర్వంగా ఫిఫా వరల్డ్‌కప్ సెమీఫైనల్లోకి అడుగుపెట్టింది. ఈ విజయంతో వరల్డ్‌కప్ చరిత్రలో వరుసగా మూడోసారి సెమీస్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మంగళవారం డల్లాస్ వేదికగా జరగబోయే మొదటి సెమీఫైనల్లో స్పెయిన్ లేదా బెల్జియం జట్టుతో ఫ్రాన్స్ తలపడనుంది.

మ్యాచ్ ప్రారంభమైన 4వ నిమిషంలోనే లభించిన పెనాల్టీ కిక్ అవకాశాన్ని ఫ్రాన్స్ కెప్టెన్ కైలియన్ ఎంబాప్పే మిస్ చేసుకోవడంతో తొలి అర్ధభాగం ఉత్కంఠగా ముగిసింది. అయితే, సెకండ్ హాఫ్‌లో వ్యూహాన్ని మార్చిన ఎంబాప్పే.. మ్యాచ్ 60వ నిమిషంలో మెరుపు గోల్‌తో ఫ్రాన్స్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత ఆట 66వ నిమిషంలో ఎంబాప్పే అందించిన అద్భుతమైన పాస్‌ను ఓస్మేన్ డెంబెలీ గోల్‌గా మలిచి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. డెంబెలీకి ఈ టోర్నీలో ఇది 5వ గోల్ కావడం విశేషం. 2022 ఖతార్ వరల్డ్‌కప్ సెమీఫైనల్లోనూ ఫ్రాన్స్ ఇదే 2-0 తేడాతో మొరాకోను ఓడించిన సంగతి తెలిసిందే.

గతంలో 1998, 2018 లలో ప్రపంచకప్‌ను ముద్దాడిన ఫ్రాన్స్.. ప్రస్తుత టోర్నీలో ఆడుతున్న తీరు చూస్తుంటే ఈ ఏడాది కూడా టైటిల్ ఫేవరెట్‌గా కనిపిస్తోందని మాజీ క్రీడాకారులు విశ్లేషిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఫ్రాన్స్ జట్టు అత్యధికంగా మొత్తం 16 గోల్స్ చేసి అగ్రస్థానంలో కొనసాగుతోంది. జట్టులో ఐదు కంటే ఎక్కువ గోల్స్ చేసిన ఆటగాళ్లు ఇద్దరు (ఎంబాప్పే, డెంబిలీ) ఉండటం వారి బ్యాటింగ్ లైన్ బలాన్ని సూచిస్తోంది. జూలై 19న జరిగే గ్రాండ్ ఫైనల్లో ఫ్రాన్స్ ట్రోఫీని గెలుస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు.

